

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## గ్రేటర్ హైదరాబాద్





బుధవారం 12 మార్చి 2025 పేజీలు 11


# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత



- రూ. 41.19 కోట్ల విలువ గల వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన : ఐటీ పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): మహానగరంలో మౌలిక వసతుల కల్పనకు ప్రజాపాలన ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం ఎల్బీనగర్ జోన్ ఉప్పల్ సర్కిల్ లో రూ. 4119. లక్షల విలువ గల వివిధ అభివృాఎద్ధి పనులకు ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. రామంతపూర్ వార్డు ఇందిరా నగర్ మెట్ల గల్లి లో రూ. 88.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న సివరేజ్, సి సి రోడ్డు పనులకు, కోటి రూపాయల వ్యయంతో రామంతపూర్ రజక సేవా సంఘం, అంబేద్కర్ సేవా సంఘం మొదటి అంతస్తు భవన నిర్మాణ పనులకు, బాలకృాష్ణ నగర్, కె.టి.ఆర్ నగర్ లలో కోటి 20 లక్షల వ్యయంతో 450/300 డయా సీవరేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులకు, ఉప్పల్ భగాయత్ ఫేస్ 1 లో నీటి సరఫరా వ్యవస్థ, సీవరేజ్ సిస్టం పటిష్టత, మౌలిక వసతుల అభివృాఎద్ధికి రూ. 25.43 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. రూ. 6.26 కోట్ల వ్యయంతో సూర్య నగర్, శ్రీరామ కాలనీ, లక్ష్మారెడ్డి కాలనీ, శేష సాయి నగర్, సౌత్ స్వరూప్ నగర్, స్వరూప్ నగర్, సత్య నగర్, టి.వి కాలనీ లలో సిసి రోడ్డు, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు, ఉప్పల్ సర్కిల్ భరత్ నగర్ రామాలయం మిగతా 2లో

### ప్రత్యేక అవసరాల పిల్లలకోసం
## వసతి గృహ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపండి
### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ జిల్లాలోని మానసిక పిల్లలకోసం వసతి గృహం ఏర్పాటుకు తగిన ప్రతిపాదనలు పంపాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కాచిగూడలోని ప్రభుత్వ బాలికల ప్రత్యేక గృహ,బాలికల సదనంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, ప్రత్యేక అవసరాలు ఉన్న మానసిక పిల్లల వసతిగృహంకోసం భవనాన్ని పరిశీలించారు. ప్రత్యేక గృహంలో ప్రత్యేక అవసరాలుగల పిల్లలకోసం క్రీడా మైదానంను పరిశీలించారు. అనంతరం కిచెన్ రూమ్,డైనింగ్ రూమ్,కళా వేదిక,న్యూట్రిషన్ గార్డెన్‌లను కూడ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ అంశాలకు సంబంధించిన కేసుల్లో ఉన్నటువంటి పిల్లలు మనధైర్యంతో ఉండెలా తగిన కౌన్సిలింగ్ ఇస్తూ అండగా ఉండాలన్నార. బాలిక ప్రత్యేక గృహం,సదనంలో పిల్లల సంఖ్యను,ఆరోగ్య సంరక్షణకై చేపడుతున్న చర్యలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాత భవనం పరిసరల ప్రాంతాలనుకూడ పరిశీలించి,వాటిని ఏప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పిల్లలు క్రీడల్లో పాల్గొనేలా చూడాలని, రాష్ట్రం మొత్తంలో హైదరాబాద్‌లోనే బాలికలకోసం ప్రత్యేక గృహం,సదనం ఒక్కటే ఉన్నందున పిల్లల సంఖ్య ఏక్కువగా రావడంతో ఆదిశగా తగిన వసుతలు కల్పించాలన్నారు.పిల్లలు మనోధైర్యంను కోల్పొకుండా తగిన కౌన్సిలింగ్‌ను ఇవ్వాలని,వసతి గృహంలో మగ్గంద్వారా నేస్తున్న బెడ్‌షీట్స్,టవల్స్‌ను పరిశీలించి, వాటికి తగిన మార్కెటింగ్ సదుపాయాన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.డి. రాజేందర్, ఇన్‌ఛార్జీ ప్రిన్సిపాల్ అమూల్య, తహసిల్దార్ సంధ్యారాణి,కౌన్సిలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన నీటితో దుర్గం చెరువు కళకళలాడాలి



### బల్దియా కమిషనర్ ఇలంబర్తి

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి ఐటి జోన్ లో అత్యంత కీలకమైన దుర్గం చెరువును స్వచ్ఛమైన నీటితో కళకళలాడేలా తీర్చిదిద్దాలని బల్దియా కమీషనర్ ఇలంబర్తి స్పష్టం చేశారు. చెరువులోకి చేరే మురుగునీటికి పూర్తిగా చెక్ పెట్టి, వర్షపు నీరు వచ్చేలా పూర్తిస్తాయి వ్యవస్థను అభివృాఎద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని దుర్గం చెరువును జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ,జలమండలి ,ఎస్ ఎన్డీపీ విభాగాల అధికారులతో కలిసి కమిషనర్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా జలమండలి చేపట్టనున్న మురుగునీటి డైవర్షన్ నిర్మాణ పనులపై సంబంధిత అధికారులతో చర్చించారు .ఎస్ ఎన్ డి పి ఆధ్వర్యంలో చేపడుతున్న స్ట్రామ్ వాటర్ లైన్ పురోగతిని ఆయన పరిశీలించారు .అనంతరం బల్దియా కమీషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ మురుగనీటిని దారి మళ్లించేలా పటిష్టమైన డ్రైనేజీల నిర్మాణానికి సమర్ధవంతమైన ప్రణాళికలను రూపొందించాలని ఆదేశించారు. భవిష్యత్తులోనూ మురుగునీటి పరిమాణాన్ని తట్టుకునేలా తగినంత మోతాదులో మిగతా 2లో

# ఇది సనాతన ధర్మంపై దాడి

### మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని గాంధీ నగర్ లోని శ్రీ రామలింగేశ్వర శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం తెల్లవారుజామున చోటు జరిగింది. పాదరక్షలతో ఆలయంలోకి ప్రవేశించి స్వామివారి ఆలంకరించిన ఆభరణాలను దోచుకెళ్ళారు. సంఘటన స్థలానికి చేరు కున్న పలు హిందూ సంఘాల నాయకులను సోమవారం కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. హిందూ సంఘాల నాయకుల అరెస్టును భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ శ్రీ మాధవరం కాంతారావు తీవ్రంగా ఖండించారు, ఈ సందర్భంగా కాంతారావు గారు మాట్లాడుతూ శివాలయంలో స్వామి వారి ఆభరణాలను చోరి జరగడం దారుణమని అన్నారు. ఆలయంలోకి చెప్పులతో ప్రవేశించడం హిందూ మనోభావాలను దెబ్బ తీసే మిగతా 2లో

# నవభారత్ నగర్ కాలనీలో సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే గాంధీకి వినతి





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ డివిజన్ పరిధిలోని నవభారత్ నగర్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృాఎద్ధి పనులపై మంగళవారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. దీనిపై పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా నవభారత్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలలో అంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచాలని, అవసరమున్న చోట భూగర్భ పైప్ లైన్లు వేయాలని , వీధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ త్వరలోనే నవభారత్ నగర్ కాలనీలో పర్యటిస్తానని, కాలనీలలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, డ్రైనేజి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని, త్వరలోనే అవసరమున్న చోట రోడ్లను, భూగర్భ పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని, కాలనీలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , నవ భారత్ నగర్ కాలనీ వాసులు సాదిక్, కలిల్ , గిరీష్ తేజ్ రెడ్డి, . సలీం, ఆఫ్రోజ్, ఉమాదేవి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్జీఓస్ కాలనీలోని సమస్యలకు శాశ్వత పరిష్కారం : కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : టీఎన్జీవోస్ కాలనీ లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్జీవోస్ కాలనీ వాసులతో ఆయన సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్బంగా సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు. తమ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని, మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కాలనీ వాసులు కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ పనులను రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని,మంజీర మంచీ నీటి వసతిని మెరుగుపరుస్తామని,దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి టీఎన్జీవోస్ కాలనీ లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలియచేసారు.పెరుగుతున్న జనాభా దృాఎశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ దయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృాఎషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎం నరేందర్ రెడ్డి,డిఈ విసాలాక్షి, జి.హెచ్.ఎం.సి అధికారులు,డివిజన్ నాయకులు, టీఎన్జీవోస్ కాలనీ కమిటీ సభ్యులు,కాలనీ వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాగం అనిరుధ్ యాదవ్ జన్మదిన వేడుకలు





కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాజీ స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డ్ ఛైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ ల ప్రథమ తనయుడు రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, యువనాయకులు,స్నేహితులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాగం అనిరుధ్ యాదవ్ మాట్లాడుతూ..తనపై చూపించిన అభిమానానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటానన్నారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు.

# మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

**మొదటి పేజి తరువాయి :**కాలనీ వద్ద రూ.1.52 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీవరేజ్ రీమోడలింగ్, స్ట్రామ్ వాటర్ డ్రైన్, సి సి రోడ్డు పనులకు, ఉప్పల్ సర్కిల్ డివిజన్ 14 లోని పద్మావతి కాలనీ, ఆనంద్ నగర్, సౌత్ స్వరూప్ నగర్, 7హిల్స్ కాలనీ, వెంకటేశ్వర కాలనీలో రూ. 4.88 కోట్ల వ్యయంతో ప్రస్తుత సీవరేజ్ లైన్లను రీమోడలింగ్ చేసేందుకు మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన లు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఉప్పల్ – నారపల్లి ఫ్లైఓవర్ పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని, ఉప్పల్ నుండి ఘట్కేసర్ వరకు కొత్తగా ఐటీ కారిడార్ ఏర్పాటు చేస్తామని, హైదరాబాద్ నలుమూలలా మెట్రో రైలు, తీసుకువస్తామని, కాలుష్యం లేని బస్సులను తీసుకువస్తామని మంత్రి తెలిపారు. మూసీ నది ప్రక్షాళన చేయడంతో పాటు మూసీ పరివాహక ప్రాంత ప్రజల సమస్యలు తీరుస్తామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ని ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ



కార్యక్రమంలో మేడ్చల్–మల్కాజ్ గిరి జిల్లా కలెక్ట్ గౌతం పొత్రు, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, స్థానిక కార్పొరేటర్లు రజిత, బండారు శ్రీవాణి, బొంతు శ్రీదేవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన నీటితో దుర్గం చెరువు కళకళలాడాలి

**మొదటి పేజి తరువాయి :** పైవుల నిర్మాణాన్ని చేపట్టాలన్నారు .వర్షపు నీరు స్ట్రామ్ వాటర్ డ్రైనేజ్ ద్వారా చెరువులోకి చేరేలా పటిష్ఠమైన నాన్యమైన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు .దుర్గం చెరువు లో పరిశుభ్రమైన జలాలు నింపి ఆహ్లాదకరమైన పరిసరాలను నగర ప్రజానీకానికి అందించేలా పటిష్ట కార్యాచరణతో ముందుకు సాగాలని కమీషనర్ తెలిపారు .పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జోనల్ కమిషనర్, సంబంధిత విభాగాల అధికారులను బల్దియా కమిషనర్ ఇలంబర్తి ఆదేశించారు.

# ఇది సనాతన ధర్మంపై దాడి

**మొదటి పేజి తరువాయి :**

ప్రయత్నమేనని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ దేవాలయాలపై, హిందువులపై, సనాతన ధర్మంపై దాడులు ఎక్కువైయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగలను పట్టుకోవాల్సిన పోలీసులు హిందు సంఘాల నాయకులను అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. వెంటనే హిందూ నాయకులను విడుదల చేసి దుండగులను శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సనాతన ధర్మంపై జరుగుతున్న ఈ దాడులను హిందులందరూ ఛత్రపతి శివాజీ, శంభాజీ మహారాజు స్ఫూర్తితో ఖండించాలని ఈ సందర్భంగా కాంతారావు పిలువునిచ్చారు.

# ఆరె కటిక మహాసభ విజయవంతం



తెలంగాణ ఆరెకటిక మహాసభ రవీంద్రభారతిలో ఘనంగా జరిగింది.టీ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఆరె కటిక ల సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.మంత్రి జూపల్లి హాజరయ్యారు. బీసీ –డీ నుండి బీసీ – ఏ లోకి చేర్చాలని ఆరె కటిక నేతలు కోరారు.నగరంలో జియాగుడా గౌలి గుడా మండీలను ఇతర మండీలను ఆరెకటికలకు ఇవ్వాలని నేతలు కోరారు.కార్పొరేషన్ ప్రకటించాలని నామినెటెడ్ పదవులు ఇవ్వాలని నేతలు కోరారు.: రాష్ట్ర వ్యాప్తంగా ఆరె కటికలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
ముషీరాబాద్ మేజర్ న్యూస్

# వైద్య శిబిరం



జనప్రియా అబోడ్స్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి ఎ.పావని వినయ్ కుమార్ .గాంధీనగర్ డివిజన్ లోని జనప్రియ అబోడ్స్ అపార్ట్మెంట్స్ లో డాక్టర్.శంకర్ పీపుల్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గారు మాట్లాడుతూ ప్రజలకు ఉచిత వైద్య సేవలను అందించేందుకు ఈ రోజు డాశంకర్ గారు,పీపుల్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వైద్య శిబిరం ద్వారా స్థానిక ప్రజలకు సేవలందించడం ఎంతో అభినందనీయం అని అన్నారు. వైద్య శిబిరంలో సేవలందించిన,నిర్వాహకులకు,హాస్పిటల్ సిబ్బంది ప్రత్యేక కృా ఎతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ★బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ శ్రీ ఎ.వినయ్ కుమార్ గారు, బొర్లకుంట దీపక్ కుమార్ , సలహాదారులు డాఅర్జున్ డా మన్మోహన్ , డా బాషా, డాపల్లవి , ఎస్. తిరుమల్ పి.శృాఎతి, భవ్యవతి, మౌనిక,సబిత మరియు ఇతర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. **: ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# మానవ జాతికి మహిళ ఒక వరం : సత్యం శ్రీరంగం

**మానసికంగా పరిపూర్ణ ఆరోగ్యాంగా ఉండడం ద్వారా కోరుకున్న రంగంలో చక్కటి అభివృాఎద్ధి సాధించవచ్చు. – కో చైర్ పర్సన్ ఇందుమతి శ్రీరంగం**




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మహిళలపై హింసను నిలువరిద్దాం.. వారిని ఎదగనిద్దాం.. ప్రోత్సహిద్దాం.. హక్కులను కాపాడుదాం.. రక్షణగా నిలబడుదాం అని టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం అన్నారు. ఖైత్లాపూర్ లోని చీర్స్ ఫౌండేషన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం పిల్లలకి అన్న ప్రసాద వితరణ చేసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ వురుషులతో పాటు అన్ని రంగాల్లో మహిళలది సమాన పాత్ర ఉంటుంది అని అన్నారు. కుటుంబ అభివృాఎద్ధిలో స్త్రీ పాత్ర త్యాగపూరితమైనదన్నారు. శక్తి స్వరూపిణి స్త్రీ.. బహుకృాఎత రూపిణి స్త్రీ.. బహుముఖ ప్రజ్ఞాశాలి స్త్రీ మానవ సృాఎష్టికి మూలకారిణి స్త్రీ అని అన్నారు. తల్లిగా తోబుట్టువుగా భార్యగా బిడ్డగా భిన్నరూపాలలో స్త్రీమూర్తి అందిస్తున్న సేవలు వెల కట్టలేనివి అని తెలిపారు. మహిళామణి లేని ఇల్లు దీపం లేని కోవెల వంటిదని తెలియజేశారు. ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని చెప్పుకొంటుంటామని అది సత్యమన్నారు స్త్రీలను గౌరవించే చోట శాంతిసౌభాగ్యాలు విలసిల్లుతాయని తెలిపారు. మానవ జాతికి మహిళ ఒక వరం. మహిళాభ్యుదయానికి చిత్తశుద్ధితో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కృాఎషి చేస్తోందన్నారు. మహిళల అభివృాఎద్ధి, సంక్షేమం కోసం పథకాలు అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మహిళా బంధుగా ఆదరణ పొందుతుందన్నారు. అనంతరం ఇందుమతి శ్రీరంగం మాట్లాడుతూ పరిశుభ్రత జీవన విధానం కావాలన్నారు. యుక్త వయస్సు ప్రారంభంలో ఉన్న బాలికలు తమ శరీరంలో జరుగుతున్న మార్పులను గుర్తించి, వాటి పట్ల అవగాహనా పెంచుకోవాలన్నారు. ఉత్తమ ఆహారవు అలవాట్లు, చక్కటి నిద్ర మానసిక ఆర్యోగనిస్తాయన్నారు. మహిళలంతా ఆర్థికంగా బలంగా మారడంతో పాటు సామాజిక, రాజకీయ రంగాల్లోనూ ఉన్నత స్థానాలకు చేరాలన్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం నిరంతరంగా సాధన చేసి అత్యుత్తమ ప్రగతిని సాధించాలని తెలిపారు. అన్ని రంగాల్లో వురుషులకు దీటుగా రాణించగలమని అతివలు రుజువు చేస్తున్నారని స్పష్టం చేశారు. ఇంటిని చక్కదిద్దడంలోనే కాదు..అంతరిక్షంలోనూ విహరిస్తున్నారని తెలిపారు. దేశ రక్షణలోనూ మేము సైతం అంటూ బాధ్యతలు తీసుకుని, విజయవంతంగా విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. క్రీడలు, వ్యవసాయం, వైద్యం, విద్య, రాజకీయం.. ఇలా ఏ రంగమైనా ఆకాశమేహద్దుగా మహిళలు దూసుకుపోతున్నారని తెలియజేసారు. యువత ఆకర్షణలతో పేడదోరణి పట్టి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాలపై దృాఎష్టి సారించి లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. విద్యార్థులపై తల్లిదండ్రులు, గురువులు పెట్టుకొన్న ఆశలను నెరవేర్చాలని తెలిపారు. ఆరోగ్యమైన పౌరులు దేశప్రగతికి కీలకమన్నారు. మహిళలు ఆరోగ్యం పై ప్రత్యేక దృాఎష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మేడ్చెల్ జిల్లా ఉపాధక్షురాళ్లు జ్యోతి, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రామగాళ్ల రమాదేవి, సంధ్య, డివిజన్ ల అధ్యక్షురాళ్లు మారుతీ, పొన్నం రజిత, జోజమ్మ, భారతమ్మ, విజయలక్ష్మి, యమున రాధ, గుండా జ్యోతి, . బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృాఎష్ణ రాజ్ వుత్, ఏఎంసి డైరెక్టర్స్ అరుణ్ గౌడ్, నరేష్, పవన్, మహిళా సీనియర్ నాయకురాళ్లు బండి సుధ, కైలా, కల్పన, నాగ శిరీష, రామేశ్వరి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# స్వంత డబ్బులతో పవర్ బోర్లు మరమ్మతు చేయిస్తా : మేకల రాముయాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వాడుక నీటి కోసం గౌతంనగర్ డివిజన్ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించానని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని, అవసరమైతే తన స్వంత డబ్బులతో పాడై పోయిన ఆ పవర్ బోరులను మరమ్మతు చేయించి అందుబాటులోకి తీసుకుని వస్తానని బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్ అన్నారు. మంగళవారం ఆయన, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీతయాదవ్ ల ఆదేశాల మేరకు గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఇందిరా నెహ్రూనగర్ లో పర్యటించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు నీటి సమస్యను ఆయన దృాఎష్టికి తీసు కుని వచ్చారు. కాలనీలో ఉన్న రెండు బోర్లు పాడై పోయాయని, దీంతో నీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ఈ సమస్యను పరిష్కరిం చాలని కాలనీవాసులు కోరారు. దీనికి. స్పందించిన రాము యాదవ్ మాట్లాడుతూ..బోర్లు మరమ్మతులు చేయాలని పలు మార్లు సంబంధిత అధికారులను కలిసి కోరామన్నారు. వారు స్పందించని



పక్షంలో, తన సొంత డబ్బులతో పవర్ బోర్లు మర మ్మతుకు చర్యలు తీసుకుంటానని ఆయన కాలనీవాసులకు భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకన్న, బైరు అనిల్, కాటంరాజు, క్యాటరింగ్ శ్రీనివాస్, చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

# హజ్ యాత్రికుల కోసం అత్యవసర ఆరోగ్య సూచనలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హజ్ యాత్ర అనేది పవిత్రమైన యాత్రగా భావించబడినా, అధిక జనసాంద్రత కారణంగా కొన్ని వ్యాధుల వ్యాప్తికి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా, మెనింజోకోకల్ మెనింజిటిస్ అనే ప్రాణాంతక వ్యాధి వేగంగా వ్యాపించే ప్రమాదం ఉంది. ఈ వ్యాధి మెదడుకు మరియు వెనుక నరాలకు ప్రభావం చూపే ప్రమాదకరమైన వావును కలిగిస్తుంది.డా. అంకుశ్ కొమ్మావార్, కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, నియోనాటాలజిస్ట్ (అంకురా హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్), ఈ వ్యాధి నివారణ కోసం మెనింజోకోకల్ టీకా వేయించుకోవడం ఎంత అవసరమో వివరించారు. హజ్ వంటి భారీ జన సమూహాలు కూడే ప్రదేశాల్లో ఈ వ్యాధి వ్యాప్తి అధికంగా ఉంటుంది. అందుకే, ప్రపంచ ఆరోగ్య సంస్థ మరియు సౌదీ ఆరోగ్య మంత్రిత్వ శాఖ హజ్ యాత్రికులకు మెనింజోకోకల్ టీకా తప్పనిసరి చేసింది, అని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ ఈ టీకాను ప్రతి యాత్రికుడు వేయించుకోవాలనే ఉద్దేశంతో ముందస్తు ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు, హైదరాబాదులోని నాంపల్లి, మలక్పేట్, కింగ్ కోటి ఆసుపత్రులను అధికారిక టీకా కేంద్రాలుగా గుర్తించారు. హజ్ యాత్రకు వెళ్లే కనీసం 10 రోజుల ముందు ఈ టీకా వేయించుకోవడం చాలా ముఖ్యం. ఒకసారి వేయించిన టీకా మూడేళ్ల పాటు ప్రభావంగా ఉంటుంది, అని డా. అంకుశ్ కొమ్మావార్ సూచించారు.అంకురా హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్, హజ్ యాత్రికులకు మెరుగైన వైద్య సేవలను అందిస్తోంది. ముఖ్యంగా, 40% పైగా మహిళా యాత్రికులు ఉండటంతో, వారి ప్రత్యేక ఆరోగ్య అవసరాలను దృాఎష్టిలో ఉంచుకుని అవసరమైన వైద్య పరీక్షలు, రక్షణ టీకాలు అందించేందుకు ఆసుపత్రి ముందుకొచ్చింది. హజ్ యాత్ర ఎంతో పవిత్రమైనది. కానీ, ఆరోగ్య పరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యం. ఈ టీకా తీసుకోవడం ద్వారా యాత్రికులు సురక్షితంగా, ఆరోగ్యంగా తమ పవిత్ర యాత్రను పూర్తిచేసుకోవచ్చు, అని డా. అంకుశ్ కొమ్మావార్సూచించారు.

# మెడ చీము తొలగింపుకు అరుదైన శస్త్రచికిత్స

**రోగి ప్రాణాలను కాపాడిన మెడికవర్ హాస్పిటల్ వైద్యులు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి: వరంగల్ ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల గణేష్ పది రోజుల నుండి జ్వరం, తీవ్రమైన మెడ నొప్పి తో ఆహారం కోసం మింగడంలో ఇబ్బంది బాధపడుతున్నాడు. డిసెంబర్ 5న ఒక ఆసుపత్రిలో చికిత్స నుండి ఉపశమనం లభించకపోవడంతో, మెడికవర్ హాస్పిటల్స్ ప్రఖ్యాత ఈఎన్టీ సర్జన్ డాక్టర్ భరద్వాజ్ను సంప్రదించాడు. మూల్యానం తర్వాత, డాక్టర్ భరద్వాజ్ రోగికి మెడియాస్టినల్ చీముతో ఎడమ పారాట్రాషియల్ డీప్ నెక్ స్పేస్ చీము ఉందని నిర్ధారించారు, ఇది సిటీ స్కాన్ ద్వారా 50–60 మి.లీ. చీము పేరుకుపోయినట్లు నిర్ధారించబడింది. మెడియాస్టినల్ చీము చాలా అరుదు కానీ వాటి స్థానం కారణంగా చాలా క్లిష్టమైనది, ఊపిరితిత్తులు, గుండె శ్వాసకోశ ఇబ్బందులతో సంబంధం ఉన్న ప్రాణాంతక సమస్యలను కలిగి ఉంటుంది. మిడ్లైన్ నెక్ అప్రోచ్ మెడియాస్టినల్ అప్రోచ్ ఉపయోగించి, హెమిస్టెర్నోటమీ ద్వారా ఎడమ పారా ట్రాచల్ డీప్ నెక్ స్పేస్ , మెడియాస్టినమ్ నుండి చీమును తొలగించడానికి సహాయక చికిత్సతో పాటు సంక్లిష్టమైన శస్త్రచికిత్స జరిగింది.డాక్టర్ భరద్వాజ్ కార్డియోథొరాసిక్ వాస్కులర్ సర్జన్ డాక్టర్ అల్లాడి సృాఎజన్ సహాయంతో శస్త్రచికిత్సను విజయవంతం గా నిర్వహించారు. 3 వారాల తర్వాత ఆరోగ్యకరమైన గ్రాన్యులేషన్ కణజాలం గుర్తించబడిన తర్వాత ద్వితీయ కుట్టుతో గాయం మూసివేయబడింది. తదుపరి సిటీ స్కాన్లో చీము పూర్తిగా తగ్గిపోయిందని నిర్ధారించారు. పేషెంట్ ఇప్పుడు స్థిరంగా ఉన్నాడు. ఈఎన్టీ సర్జన్ డాక్టర్ భరద్వాజ్ పేషెంట్ పూర్తిగా కోలుకున్నట్లు నిర్ధారించారు.

## ప్రణయ్ హత్య, తీర్పుతో సాటి మనిషి ని గౌరవించడం నేర్చుకోండి

**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ.**

సైఫా బాద్ / మేజర్ న్యూస్ : ఒక మనిషి శాశ్వతంగా నిర్మూ లించాలనే ఆలోచనకు ముందు, మనిషిని తిరిగి బతికించడం అసాధ్యం అనే సత్యం తెలుసు కోవాలని, మాల మహానాడు, జాతీయ అధ్యక్షులు, డా. పబ్బతి శ్రీకృాఎష్ణ అన్నారు. ప్రణయ్ హత్య నేపథ్యంలో సోమవారం న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఉదాహరిస్తూ ఆయన మాట్లాడారు. మనిషి సృాఎష్టించిన కులాల కుంపటిలో ఇంకా పరువు పేరుతో హత్యలు చేయడం మానుకోవాలని డాక్టర్ పబ్బతి శ్రీకృాఎష్ణ. ఈ దేశ మానవ సమాజానికి విజ్ఞప్తి చేశారు. క్షణిక ఆవేశంలో ఎంతో భవిష్యత్తు ఉన్న వ్యక్తిని చంపి, ఇద్దరు ప్రేమికులను విడదీసి ఒక బిడ్డ కు తండ్రి లేకుండా, భార్య కు భర్త లేకుండా చేయడంతో, నేడు మరో కుటుంబం కూడా అనాథ గా మారిపోయిందని గుర్తు చేసారు. మిమ్మల్ని రెచ్చ గొట్టిన కులం వాళ్ళు నేడు ఎక్కడ ఉన్నారు. మీరే లేకుండపోయారని, చట్టం ముందు మీరు దోషులుగా చివరికి మీరు కూడా ప్రాణాలు కోల్పోతున్నారు. కనుక ప్రజలు కులం కోణంలో ఆలోచించ కుండా మానవత్వం తో ఆలోచన చేయండని పిలుపు ఇచ్చారు.

IN THE COURT OF THE HON'BLEPRL. JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT. AT: HAYATHNAGAR.
O.S NO: 149 OF 2025
BETWEEN:
1.Jyosula Jaya Laxmi & Others ..PLAINTIFFS
AND
1. Mandal Revenue Officer, Hayathnagar Mandal, Hayathnagar District.
2. All concerned. ..DEFENDANTS
To,
All Concerned. ..Defendant No:2
The general public is hereby informed that the plaintiffs herein have filed the above O.S No: 149 of 2025 to declare them as the legal heirs of Late. Jyosula Laxmi Narayana. The said case is posted on 25-3-2025 before the Hon'ble Prl. Junior Civil Judge Cum XIV Addl. Judicial Magistrate of First Class, RangaReddy District, At: Hayathnagar.
That if any person/s or institution/s have any claim or objection in the above case, he/she/they may make appearance before the above stated Hon'ble court on 25-3-2025 at 10.30 A.M with the objection/s if any, along documentary evidence in proof of their claim.
(By order of the Hon'ble Court)
J. SURYA PRASAD, ADVOCATE
Office at: 3-6-369/A/10, Flat No. 4, 2nd Floor, Street No. 1, Himayathnagar, Hyderabad-29.
Ph No: 9949795679.

IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT SECUNDERABAD O.S. NO. 303 OF 2020
BETWEEN:
K.Uday Kumar ...Plaintiff
AND
N.Nagender & others ...Defendants
Notice to the Defendant no.1 & 2
I). N.Nagender S/o. N.Eerappa, Aged about 51 years, Occ: Central Govt. Employee (SCR), R/o. H.No. 10-345/22, P.V.N. Colony, Malkajgiri, Hyderabad-47
Office Address: C/o. Senior D.P.O Hyderabad Bhawan, Ground Floor, Secunderabad-500017
2. Smt. N.Shakuntala, W/o. N.Nagender, Aged about 45 years, Occ: Pvt. Service, R/o. H.No. 10-345/22, P.V.N. Colony, Malkajgiri, Hyderabad-47.
The above plaintiff filed a suit for recovery of amount of Rs.4,51,000/- with an interest at 24 % p.a. from 5.1.2019 till realisation against the Defendant 1 & 2 and the case is posted on 04.04.2025 for your appearance either in person or through an Advocate at 10.30 a.m. in the above court, failing which you will be set ex-parte and further steps will be ordered in your absence.
By the order of the court
S.Anuradha Naidu, Advocate
11-2-453, Namalagundu, Secunderabad.

IN TI IE COURT OF THE HON'BLE ADDL. JUNIOR CIVIL JUDGE CUM VII ADDL. METROPOLITAN MAGISTRATE : R.R.DISTRICT: AT : HAYATHNAGAR
O.S.No. 135 OF 2025
Between: Samuel Nischalanand Charles ..Plaintiff
And
Chitrala Jagadish & others ..Defendants
To
All concerned
Take notice that the plaintiffherein have filed the above suit for declaration, declare the plaintiff as Legal Heir of the Deceased Smt. Chellamma Charles and Sucharitha Charles D/o S.J.Charles. The above suit is posted on 21-03-2025. If any person or persons having any objection/interest in respect of the claims made by the plaintiff may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.
SCHEDULE OF PROPERTY
All that piece and parcel of Open Plot No.36, admeasuring 202 Sq.Yds or 168.88 Sq.Mtrs. situated at Munaganoor Village, and Grampanchayat, Hayathangar Revenue Mandal Ranga Reddy District and bounded by, NORTH: Plot No. 35, SOUTH: Plot No.37, EAST: Plot No.43&WEST: 30' wide Road
// BY ORDER OF THE COURT //
K.SATHISH KUMAR, M.ALEKHYA
Advocates, Hyderabad
Counsel for the Plaintiff

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S. NO: 735 OF 2025
Between:
Surya Prakash Rathi and Others ... Plaintiffs
AND
All Concerned and others ... Defendants
To
All Concerned,
It is hereby informed to the general public that the above plaintiffs have filed a suit before the Hon'ble XX Junior Civil Judge , City Civil Court, At: Hyderabad. seeking declaration to declare the plaintiffs are the LEGAL HEIR OF LATE Smt. Shakuntala Rathi WHO DIED 04-01-2024. If any person/ s has any objection in the above matter, such person/ s may appear before the Hon'ble Court on 24-03-2025 personally or through an advocate along with the relevant documents, failing which the Hon'ble Court shall proceed to decide the matter on merits in accordance with law.
"BY ORDER OF THE COURT"
AJAY KULKARNI *B.A., LL.B.*
ADVOCATE
H.No. : 3-4-382/1, Basanth Nagar Colony, Kachiguda, Hyderabad - 500027
Cell : +91 9849170837

# కొనలేక.. కొట్టేశారు

**• కుటుంబ బాధలు పోవాలని విగ్రహాల చోరీ • ఇద్దరు నిందితుల అరెస్ట్**
**• ఎస్ఆర్ నగర్ ఏసీపీ పి.వెంకటరమణ**



అమీర్ పేట,మేజర్ న్యూస్: ఓ బాబా చెప్పారని పంచలోహ విగ్రహాలను కొనాలనుకున్నారు ఆ మహిళలు.కానీ కొనేందుకు కుటుంబ ఆర్థిక స్థితి సహకరించలేదు.పుట్టెడు కష్టాలు చుట్టుముట్టి కుంగుదీస్తున్నాయి.పూజిస్తే కష్టాలు తొలగుతాయనే ఆశ మాత్రం వారిలో తగ్గలేదు.అందుకే తమ కష్టాలు తొలగాలంటే పూజ చేయాలి..అందుకోసం విగ్రహాలు కావాలని నిర్ణయించుకొని దేవాలయం నుంచి పంచలోహ విగ్రహాలను చోరీ చేశారు.ఈ సంఘటన ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో మార్చి 8న చోటు చేసుకుంది.ఈ మేరకు మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఆర్ నగర్ ఏసీపీ పి.వెంకటరమణ వివరాలను వెల్లడించారు.ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం బంజారాహిల్స్ కు చెందిన అడిదల స్వర్ణలత (29) సోదరుడు ఆంద్రూ నవంబరు 2018లో అనారోగ్యంతో చనిపోయాడు.జనవరి 2019 సోదరుడి కుమారుడు వివేక్ ఆత్మహత్య చేసుకున్నాడు.అదే ఏడాది మే నెలలో స్వర్ణలత సోదరి భర్త,ఆమె తండ్రి చనిపోయారు.ఆ బాధ నుంచి తేరుకోక ముందే ఆమె భర్త ప్రమాదంలో మరణించాడు.ఈ క్రమంలో కష్టాల నుంచి గట్టెక్కాలని ఓ బాబాను వారు కలిశారు.విగ్రహాల ప్రతిష్టాపన చేసి పూజిస్తే మంచి ఫలితం ఉంటుందని బాబా వారికి సూచించాడు.అయితే విగ్రహాలను కొనుగోలు చేసే స్థోమత లేకపోవడం కొనలేకపోయింది.సమయం గడుస్తున్న కొద్ది సమస్యలు చుట్టుముట్టేస్తున్నాయి.దీంతో విగ్రహాలు తేలికగా చోరీ చేసే వీలున్న ఆలయం కోసం వెతకడం ప్రారంభించింది. తన ఆలోచనను సోదరి జె.పావని(26)తో పంచుకుంది.ఈ క్రమంలో మార్చి 8న ఎస్ఆర్ నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో గురుమూర్తినగర్ శ్రీ వినాయక దేవాలయంలో పంచలోహ విగ్రహాలను తస్కరించారు.దేవాలయ ఈఓ సాలిమడుగు నరేందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొన్న పోలీసులు దర్యాప్తును చేపట్టారు.నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి శివపార్వతులు,సత్యనారాయణ స్వామి మొత్తం 3 పంచలోహ విగ్రహాలను స్వాధీనం చేసుకున్నారని ఏసీపీ వెల్లడించారు.వారిని కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించినట్లు తెలియజేశారు.దేవాలయ నిర్వాహక కమిటీలు ఆలయ పరిసరాల్లో పటిష్టమైన నిఘా,భద్రత వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.తద్వారా శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్ సీఐ టి.శ్రీనాథ్ రెడ్డి,డీఐ ఎం.గోపాల్,డీఎస్ఐ వై.యువరాజ్,క్రైమ్ సిబ్బంది ఎంవి రమణమూర్తి,పి.మురళికృష్ణ, స్టేషన్ సిబ్బంది సిహెచ్ వాసు తదితరులున్నారు.

## దేవాలయాల మీద దాడులు చేస్తే సహించేది లేదు

**కుమార్ యాదవ్**



కుత్బుల్లాపూర్, మేజర్న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాంధీనగర్ లో ఉన్న శివాలయం లో శివ లింగాన్ని చెప్పు కాళ్లతో తొక్కి హిందు మనోభావాలను విశ్వాసాన్ని దెబ్బ తిసిన దుర్మార్గులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నాకు పిలువునిచ్చిన నేపథ్యంలో ఉదయం 6 గంటలకు బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ను వారి నివాసం దగ్గర అక్రమ అరెస్ట్ చేసి జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు తరలించారు.... ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ శివాలయం మీద జరిగినటువంటి దాడిని తీవ్రంగా ఖండిస్తున్న అని అన్నారు. అలాగే ధర్నాకు పిలువునిచ్చిన బీజేవైఎం బిజెపి నాయకులను అక్రమ అరెస్టులు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. మత్తు పదార్థాలకు బానిసై మతిస్థిమితం లేకుండా దొంగతనానికి పాల్పడినట్లుగా పోలీస్ అధికారులు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. హిందూ దేవాలయాలపై జరుగుతున్న ప్రతి దాడిలో ఒక కుట్ర కోణం కనపడుతున్నా కూడా పోలీసులు మత్తు పదార్థాలు, మతిస్థిమితం లేకుండా అని చెవ్తూ నిందితులకు వత్తాసు పలకడం బాధాకరమైన విషయం అన్నారు. శివలింగం మీద చెప్పులతో తొక్కుతూ దొంగతనానికి పాల్పడిన నిందితుల పేర్లను వెంటనే బయటపెట్టాలని అలాగే వారిపైన చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని లేదంటే ఆందోళన కార్యక్రమాలు తప్పవని పోలీస్ యంత్రాంగాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. అరెస్టు అయిన వారిలో బిజెపి నాయకులు మహేందర్, పున్నారెడ్డి , సంతోష్ , శివ, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా జీవన సాఫల్య పురస్కారం అవార్డును అందుకున్న కూచిపూడి నాట్య గురువు డా. ఎస్పీ భారతి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ప్రముఖ కూచిపూడి నాట్య గురువు,కేంద్ర ప్రభుత్వ సంగీత నాటక అకాడమీ సభ్యురాలు డా. ఏస్పీ భారతికి, ఓ దిన పత్రిక ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదిన సాయంత్రం బంజారహిల్స్లోని తాజ్ దక్కన్ హోటల్లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా, డా. ఏస్పీ భారతి జీవన సాఫల్య పురస్కారం అవార్డును అందుకున్నారు. అనంతరం డా. ఏస్పీ భారతి మాట్లాడుతూ కూచిపూడి రంగంలో తాను అందించిన విశేష సేవలను గుర్తించి, ప్రముఖ దినపత్రిక యాజమాన్యం తనకు జీవన సాఫల్య పురస్కారాన్ని అందజేసి,ఘనంగా సత్కరించినందుకు ప్రత్యేకంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు, పత్రిక యాజమాన్యానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు డా. ఏస్పీ భారతి చెప్పారు.



## జేకే ఆర్టెక్రాఫ్ట్ డోర్మకాబా ఆవిష్కరణ




హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఆర్థిక స్థిరత్వం, అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల ఆకాంక్షల కారణంగా హైదరాబాద్లో పనితీరు ఆధారిత జీవనశైలి, యాక్సెస్ సొల్యూషన్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. ఈ మార్పును గుర్తించిన జేకే ఆర్ట్రాఫ్ట్, డోర్మకాబాతో కలిసి లగ్జరీ గృహాలు, బోటిక్ హోటళ్లు, ఆధునిక కార్యాలయ స్థలాలకు అత్యాధునిక పరిష్కారాలను అందించే నగరంలోని అతిపెద్ద లైఫ్స్టైల్ షోరూమ్లలో ఒకదానిని గ్రాండ్గా ప్రారంభించినట్లు ప్రకటించడానికి గర్వంగా ఉంది. ఈ ప్రత్యేక అనుభవ కేంద్రం సౌందర్యాన్ని కార్యాచరణతో మిళితం చేసే ప్రీమియం లైఫ్స్టైల్ ఉత్పత్తుల యొక్క క్యూరేటెడ్ ఎంపికను ప్రదర్శిస్తుంది. ఆర్కిటెక్టు, ఇంటీరియర్ డిజైనర్లు, వివేకం గల ఇంటి యజమానుల కోసం రూపొందించబడిన ఈ షోరూమ్ ఆధునిక జీవన వాతావరణాలను మెరుగుపరిచే ప్రపంచ స్థాయి పరిష్కారాలను అన్వేషించడానికి ఒక-స్టాప్ గమ్యస్థానం. డోర్మకాబా ఇండియా ఎండీ నటేష్, జేకే గ్రూప్ ఇండియా చైర్మన్ నేమ్చంద్ గాలా, ఐఐఐడీ చైర్మన్ ఆర్చ్ నిరూప్ రెడ్డి, ఆర్చ్ పల్లవి అంచూరి, ఆర్చ్ రవి అంచూరి ఈ షోరూమ్ను అధికారికంగా ప్రారంభించారు. అధునాతన, అధిక పనితీరు గల జీవనశైలి ఉత్పత్తులకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. ఈ షోరూమ్ ఆవిష్కరణ, చక్కదనాన్ని కలిపి, కస్టమర్లు వారి అభివృద్ధి చెందుతున్న ఆకాంక్షలకు అనుగుణంగా పరిష్కారాలను అనుభవించగల స్థలాన్ని సృష్టిస్తుంది అని మార్కెట్ ఇండియా ఎస్వీపీ నటేష్ బాలకృష్ణ అన్నారు.

**షోరూమ్ యొక్క ప్రత్యేకతలు**

హైదరాబాద్లోని అతిపెద్ద లైఫ్స్టైల్ షోరూమ్లలో ఒకటి, లగ్జరీ గృహాలు విల్లాల కోసం ప్రీమియం పరిష్కారాలు, బోటిక్ హోటళ్లు, ఆధునిక కార్యాలయ స్థలాలు, ప్రత్యక్ష ప్రదర్శనలు, పరిశ్రమ నిపుణులు గృహయజమానుల కోసం రూపొందించబడింది. ప్రీమియం లివింగ్ కోసం హైదరాబాద్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నందున, జేకే ఆర్టెక్రాఫ్ట్, డోర్మకాబా జీవనశైలి పరిష్కారాల భవిష్యత్తును రూపొందించడానికి కట్టుబడి ఉన్నాయి, సజావుగా డిజైన్, భద్రత మరియు సౌలభ్యాన్ని అందిస్తున్నాయి. ఆవిష్కరణను ప్రత్యక్షంగా అనుభవించండి! హైదరాబాద్లోని జేకే ఆర్టెక్రాఫ్ట్ షోరూమ్ను సందర్శించి సమకాలీన జీవన ప్రదేశాలను ఉన్నతీకరించడానికి రూపొందించిన ప్రపంచ స్థాయి పరిష్కారాలను కనుగొనండి.

## మల్కాజిగిరి రైల్వే స్టేషన్లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సబర్బన్ ట్రైన్ అండ్ బస్ ట్రావెల్లేర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జెడ్ ఆర్ యూసీసీ సభ్యులు నూర్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన, కార్యక్ర మానికి హజరైన సౌత్ సెంట్రల్ రైల్వే మహి ళా అధికారులు, అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్లు జి.సుచరితరెడ్డి సికింద్రాబాద్ డివిజన్, కె.భాగ్యం, హైదరాబాద్ డివిజన్ , సీనియర్ సెక్షన్ ఇంజనీర్, కె. వందన టెలికాం మల్కాజిగిరి, లిల్లి మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ అజ్రా సయీద్, సునీత (ఆర్ పీ ఎఫ్) ను శాలువాతో సత్కరించి, జ్ఞాపికలను అందచేశారు.అదే విధంగా మల్కాజిగిరి రైల్వే స్టేషన్ లో పనిచేస్తున్న మహిళా పారిశుద్ధ కార్మికులకు ఆయన దుప్పట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డిఆర్ యుసీసీ హైదరాబా ద్ డివిజన్ సభ్యులు పి.భరద్వాజ్, ఏ వి స్వామి అధ్యక్షుడు, శంకర్ రావు, వై.సుధా, వినయ్ తదితరులు పాల్గొన్నారు.





ఎల్బీనగర్ లో ట్రాఫిక్ సమస్యలు, రోడ్ సుందరికరణ, జంక్షన్ డెవలప్మెంట్ గురించి జోనల్ కమిషనర్ ,అధికారులు, కాలనీ ప్రజలు తో కలసి పరిశీలిస్తున్న లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి.....
**కర్మన్ ఘాట్,**
**మేజర్ న్యూస్....**

# సకాలంలో పన్నులు చెల్లించి మల్కాజిగిరి అభివృద్ధికి సహకరించండి: ఉప కమిషనర్ జి.రాజు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సకాలంలో తమ పన్నులు చెల్లించి మల్కాజిగిరి పట్టణాభివృాఎద్ధికి సహకరించాలని మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జి.రాజు కోరారు. మంగళ వారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ఆస్తిపన్ను పరిష్కా ర వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ...ఆస్తి పన్ను చెల్లిం చుటకు ఇదే చివరి గొప్ప అవకాశమన్నారు. తెలంగాణ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ జీవో నెంబర్ 109 తేదీ 07.03.2025, ద్వారా ఆస్తిపన్ను పై 90% పేరుకు పోయిన బకాయిపై వడ్డీని మాఫీ చేయడానికి వన్ టైమ్ స్కీమ్ (ఓటిఎస్)ని ప్రతిపాదించారని తెలిపారు. పన్ను చెల్లింవుదారులు 2024-25 సంవత్సరం వరకు అపరాధ రుసుము 90% మాఫీతో, కేవలం 10% శాతం అపరాధ రుసుము మాత్రమే చెల్లించేందుకు ఇది చివరి అవకా శమన్నారు. కావున, పట్టణ గృహా, వాణిజ్య వినియోగదారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించా రు. ఇప్పటి వరకు 202425 సం.గాను మొత్తం 38 .28 కోట్ల రూపాయలు వసూలు చేశామని తెలిపారు. ఇంకా 11.99 కోట్లు రూపా యలు వసూలు కావలసి ఉందన్నారు. బకాయి ఉన్న ఆస్తి పన్ను చెల్లింవు దారులకు వారెంట్లు జారీ చేస్తూ, చట్ట ప్రకారం పన్నులు వసూలు చేస్తున్నామని తెలిపారు. పెద్ద పెద్ద వాణిజ్య సంస్థలు, సినిమా హాల్స్, హోటల్స్, ఫంక్షన్ హాల్ యజమానులు తమ ఆస్తి పన్ను, వ్యాపార లైసెన్సు ఫీజులు చెల్లించాలని ఉప కమిషనర్ జి.రాజు కోరారు.

# ఘనంగా శ్రీహరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయము 14వ వార్షిక బ్రహ్మోత్సవాలు





కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజ కవర్గం హస్తి నావురం డివిజన్ పరిధిలో డిఫెన్స్ కాలనీ లో నెల వైన శ్రీ హరి హర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మో త్సవాలు సందర్భంగా మొదటి రోజు ఉదయం గణపతి వూజ, మంగళ వాయిధ్య సం ఘోషణ, వుణ్య హవచనము, వేదస్వష్టి, గోవూజ, అఖండ దీప స్థాపన, దీక్షాధారణ. అంకురారోపణ, కంకణ దారణ, ఋత్విక్ కరణం, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ, కర్మరి స్థాపన, మండపారాధనలు, బ్రహ్మ కలశస్థాపన, శ్రీ లక్ష్మీ గణపతి సహిత నవగ్రహా హోమం, నిత్య వూర్ణహూతి హారతి, కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ఆలయ చైర్మన్ వంగ చంద్రారెడ్డి లు పాల్గొని ప్రత్యేక వూజలు నిర్వహించారు. శ్రీ శ్రీ శ్రీ జగద్గురువులు శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య భారతి మహాసంస్థాన పరిపాలిత వారి అనుగ్రహంతో, బ్రహ్మశ్రీ కొడకండ్ల శ్రీరామశరన్ శర్మ గురుజీ (టివి.5) హిందూధర్మం జ్యోతిష్యులు, చాముండేశ్వరి గురుదత్తపీఠం వ్యవస్థాపకులు, మైసూర్ దత్తపీఠం ఆస్థాన విద్వాంసులు ఆచార్యబ్రహ్మత్వంలో, శ్రీ రమణ గురుస్వామి మరియు రాజ్దేశ్ పాండ్ గార్ల పర్యవేక్షణలో వూజాకార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయం డైరెక్టర్లు సద్ది సందీప్ రెడ్డి, కొక్కొండ సూర్య ప్రకాష్ గుప్తా,లంకల రమేష్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, సుంకరి రమేష్ గౌడ్, విజ్జేశ్వర్ రెడ్డి, హరీ కృా ఎష్ణ గుప్త, జగ్గిని శ్రీనివాస్ గుప్తా, నిర్మలేష్ గుప్తా, బొడ్ల మల్లికార్జున్ గుప్తా, నరేందర్ రెడ్డి, మణిపాల్ రెడ్డి, కేశవ్ రెడ్డి, చీర సత్యనారాయణ, ఆకుల భిక్షపతి గౌడ్, జి.కృాఎష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ డిఫెన్స్‌పై బాలికలకు అవగాహన



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : సెల్ఫ్ డిఫెన్స్ తో బాలికలు తమను తాము రక్షించుకోవచ్చు అని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ అన్నారు. మంగళవారం హిమాయత్ నగర్ డివిజన్లోని మైనారిటీ బాలికల పాఠశాలలో సెల్ఫ్ డిఫెన్స్ పై అవగాహన కల్పించారు. ట్రైనర్ తో కొన్ని డిఫెన్స్ టెక్నిక్స్ బాలికలకు నేర్పించారు. వీటితో బాలికలు ధైర్యంగా ఆకతాయిలను ఎదిరించి సమస్య నుంచి బయటపడవచ్చునని అన్నారు. అనంతరం పలువురు విజయతలకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మన్సూర్ సోహెల్, ప్రిన్సిపాల్ ఈ నర్మద, స్కూల్ కోఆర్డినేటర్ హన్నా మార్లిన్, డిఫెన్స్ ట్రైనర్ నాజ్, టీచర్లు స్పందన, అఫ్రీన్, అనురాధ, సుమతి ,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాత మౌలాలిలో అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ సునీతయాదవ్

**ర్యాంప్ నిర్మాణ పనులు పరిశీలించిన బీజేపీ రాష్ట్ర నేత ఫిరాసత్ అలీ బాక్రి**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని పాత మౌలాలిలో మంగళవారం కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్, బీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకుడు ఫిరాసత్అలీ బాక్రి, స్థానిక మైనారిటీ నాయకులతో కలిసి పర్యటించా రు. ఈ సందర్భంగా ఆమె, మౌలాలి చిల్లా దగ్గర నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను వారు పరిశీలించారు. ఈ రోడ్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని కార్పొ రేటర్ , కాంట్రాక్టర్ ను ఆదేశించారు. తదనం తరం చారిత్రాత్మక మౌలాలి దర్గాపైకి వాహనా లతో వెళ్ళేందుకు వీలుగా భక్తులు సౌకర్యా ర్థం నిర్మిస్తున్న ర్యాంప్ నిర్మాణ పనులనుబీజేపీ రాష్ట్ర మైనార్టీ మోర్చా నాయకుడు ఫిరాసత్అలీ బాక్రి పరిశీలించారు. ఈ నెల 22న హజ్రత్ అలీ వర్ధంతి పురస్కరించుకుని నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు మౌలాలి దర్గా సందర్శనకు వస్తుంటారని, భక్తులు ఇబ్బందులు తలెత్తకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని ఆయన సూచిం చారు. ఈ సందర్భంగా మౌలాలి గుట్టపైన పలు అభివృాఎద్ధి పనులను ఆయన పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ నాయకుడు ఖుద్దూస్, రజాఅలీ, షబ్బార్, మైనారిటీ మోర్చా మహిళా నాయకురాలు రెహనా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ, ఏపీలో ఎల్‌పియు విద్యార్థుల భవిష్యత్తుపై సూచనలు



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ విద్యార్థుల భవిష్యత్ను రూవుదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్రను బలోపేతం చేసేందుకు ప్రత్యేక సమావేశాలను నిర్వహించింది. విశాఖపట్నం, విజయవాడ, హైదరాబాద్ సహా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లోని ప్రధాన నగరాల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి. వేలాది మంది తల్లిదండ్రులు హాజరైన ఈ సమావేశాల్లో విద్యార్థుల విద్యా వురోగతి, సవాళ్లు, కెరీర్ మార్గదర్శకత్వం, ప్రాక్టికల్ లెర్నింగ్ అవకాశాలపై చర్చించారు. విశ్వవిద్యాలయ ప్రతినిధులు విద్యార్థుల అకాడమిక్ అభివృాఎద్ధి, నైవుణ్యవృాఎద్ధి మరియు ఉపాధి అవకాశాలపై వివరంగా వెల్లడించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నేరుగా సంప్రదింవులు జరిపే ఈ సమావేశాలు, విద్యార్థుల భవిష్యత్తు పై స్పష్టత తీసుకువచ్చాయని పలువురు తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ ప్రతినిధులు, ఇటువంటి సమావేశాలను భవిష్యత్తులో మరింత విస్తృాఎత స్థాయిలో నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డిని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన సత్యం గౌడ్ మంగళవారం మర్యాదవూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూన భరత్ గౌడ్ వివాహ ఆహ్వాన పత్రికను తిరుపతి రెడ్డికి కూన సత్యం గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కూన రవీందర్ గౌడ్, కూన శరత్ గౌడ్, కొడాలి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమికృత పాఠశాలల ఏర్పాటుకు ముందు, మూసివేసిన ప్రభుత్వ విద్యాలయాలు తెరిపించాలి

**మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, డా. పబ్బతి శ్రీకృష్ణ.**



సైఫా బాద్ / మేజర్ న్యూస్ : సమీకృాఎత పాఠశాలల ఏర్పాటు ఉద్దేశం ఆహ్వానించ దగ్గదే అని, దానికి ముందుగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో సదుపాయాలు కల్పించి, డాంబిక మైన మాటలు మాట్లాడితే సబబుగా ఉంటుందని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. డా. పబ్బతి శ్రీ కృాఎష్ణ ఏద్దేవా చేశారు. మంగళవారం తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణా ప్రభుత్వం చేపట్ట నున్న ఇంటిగ్రేట్. ( సమీకృా ఎత ) పాఠశాలల ఏర్పాటును ప్రజా సంఘం గా, మాల మహానాడు ఆహ్వానం పలుకుతుందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మసివేయబడిన ప్రభుత్వ పాఠశాలలను తిరిగి తెరిపించి, అక్కడ ప్రాథమిక అవసరాలు తీర్చాలి, గురుకులాల్లో నాణ్యమైన విద్య, ఆహారం అందించి, స్వంత భావనాలు నిర్మించి పేద విద్యార్థులకు ప్రభుత్వం ఇబ్బంది లేకుండా చూడాలని మాల మహానాడు విజ్ఞప్తి చేస్తున్నడాన్నారు. రాజ్యాంగ విరుద్ధం గా తెలంగాణా ప్రభుత్వం చేయబోయే ఎస్సి వర్గీకరణ ను తీవ్రంగా వ్యతిరేకస్తున్నామని పబ్బతి స్పష్టం చేసారు. బీజేపీ పార్టీ ఎస్సి ల హక్కులను హరించి మనువాదం లోకి నెట్టి వేస్తుందని ఆరోపించారు. అదే మార్గంలో కాంగ్రెస్ ప్రయాణం చేయడం శోచనీయ మని డాక్టర్ పబ్బతి ఆరోపించారు. ఎస్సి కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలి, సబ్ ప్లాన్ నిధులు అర్హత గల వ్యక్తులకు మాత్రమే ఇవ్వాలి. రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా చూడాల్సిన బాధ్యత కూడా తెలంగాణా ప్రభుత్వం పైన ఉన్నదని శ్రీకృాఎష్ణ గుర్తు చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు వెనుక ఆర్టీసీ కార్మికుల శ్రమ వెలకట్టలేనిది

- కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఐఎన్‌టియూసిని పట్టించుకోని ప్రభుత్వం
- ప్రభుత్వంపై అసహానం వ్యక్తం చేస్తున్న ఆర్టీసీ కార్మికులు
- ఎన్నికల హామీనీ మరచిన కాంగ్రెస్ ప్రభుత్వం
- యూనియన్‌ల పునరుద్ధరణలో జాప్యం ఎందుకు?
- ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: గత ప్రభుత్వ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ని గెలిపించుకుంటే సమస్యలు పరిష్కారం అవుతాయని కార్యకర్తలతో సమానంగా ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ పార్టీ గెలువుకు కృషి చేశారనీ టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ ఐ ఎన్ టి సి ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి అన్నారు. మోహిదీపట్నం డిపో వద్ద టీజీఎస్ ఆర్టీసీ ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి ఆద్వర్యంలో నాగప్ప అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి కే రాజి రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆర్టీసీ కార్మికుల పట్ల అవలంబించిన నిరంకుశ వైఖరినీ వ్యతిరేకిస్తూ 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలతో సమానంగా ఆర్టీసీ కార్మికులు శక్తియుక్తులను దారపోసి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మా కష్టాలు గట్టెకుతాయని ఆశతో గెలిపించుకున్నారని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భారత రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ కార్మిక సంఘాలు లేకుండ చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫేస్టోలో పెట్టిన కార్మిక సంఘాల పునరుద్దరణ అంశాన్ని ప్రభుత్వం ఏర్పడి 15 నెలలైనా పునరుద్ధరించకపోవడం తో కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఒక్కరుపాయి ఖర్చు లేని కార్మిక సంఘాలను పునరుద్దరించడంలో ఐ ఎన్ టి యు సి అనుబంద సంఘంగా ఎస్ డబ్ల్యూ యు విపలమైందని కార్మికులు సంధించే ప్రశ్నలకు సమాదానం చెప్ప లేక మొఖం చాటే యాల్సిన పరిస్థితి నేడు నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ప్రభుత్వ పెద్దలను కలిసి కార్మికుల సమస్యలు చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వాలని ఎన్ని సార్లు ప్రయత్నం చేసిన సమయం కల్పించకపోవడం దుర్మార్గమన్నారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కలకు 4 సార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించి ఆశతో ఎదురుచూస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరి ంచాలని కోరడం జరిగిందన్నారు. అదేవిధంగా పోన్నం ప్రభాకర్ గౌడ్ రవాణాశాఖా మంత్రి , వేం నరేందర్ రెడ్డి ప్రభుత్వ సలహా దారు , మంత్రి దుద్దిల్ల శ్రీదర్ బాబు మేనిఫేస్టో కమిటీ చైర్మన్ ,మదు యాష్కీ గౌడ్ ప్రచార కమిటీ చైర్మన్ లను పలుమార్లు కలిసి వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ప్రభుత్వంలోని మిత్రులందరికీ ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మెమరాండం ఇవ్వడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ డానికి కృషి చేసిన ఆర్టీసీ కార్మికులపై వివక్ష చూప డాన్ని స్టాఫ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి పేర్కొన్నారు.అబ్రహాం వైస్ చైర్మన్ మాట్లాడుతు మార్చి 25 న డా:సంజీవ రెడ్డి జాతీయ అద్యక్షులు ఐఎన్టీయుసి అద్యక్షతన జరుగుతున్న రాష్ట్ర విస్తృ ఎత స్తాయి జనరల్ బాడి మీటింగ్ ను విజయ వంతం చేయాలని పిలువు నిచ్చారు .ఇ.వినాయక రెడ్డి జోనల్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట ప్రభుత్వం ఆర్టీసీ యాజమాన్యం మార్చి 24 లోపు సమస్యలు పరిష్కరించనిచో 25 న జరిగే విస్తృఎత స్తాయి జనరల్ బాడి మీటింగ్ లో ప్రత్యక్ష ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు . కె.టి.రెడ్డి రాష్ట్ర కార్యదర్శి డిపో కార్యదర్శి కె.దినేష్,జి.కోమల్ రెడ్డి,పి.శోబన్ కుమార్ యం.డి.షరీఫ్,యం.డి.ఇబ్రహాయిం, ఆర్.శ్రీను,అనిత సంధ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక పురోగతి కోసం గీతం-పైటెక్ వ్యూహాత్మక భాగస్వామ్యం

## అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేసిన రెండు సంస్థల ప్రతినిధులు

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, బెంగళూరులోని పైటెక్ ఎంబెడెడ్ సిస్టమ్స్ తో అధికారికంగా అవగాహనా ఒప్పందం(ఎంవోయూ) కుదుర్చుకుంది. ఇది విద్యా సహకారం, పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలను పెంపొందించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ ఒప్పందంపై మంగళవారం రెండు సంస్థల కీలక ప్రతినిధులు– గీతం ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, పైటెక్ డైరెక్టర్–సేల్స్ అరుణ్ కుమార్, మార్కెటింగ్ చీఫ్ మురగన్ రంగనాథన్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఎంబెడెడ్ సిస్టమ్స్ అండ్ ఇండస్ట్రీ 4.0పై దృష్టి సారించే రెండు రోజుల విద్యార్థుల కార్యశాలను కూడా వారు ప్రారంభించారు. అరుణ్ కుమార్ తన ప్రసంగంలో, విద్యారంగం, పరిశ్రమ మధ్య అంతరాన్ని తగ్గించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఈ భాగస్వామ్యం ద్వారా విద్యలో స్పష్టత, సాంకేతికత యొక్క ఆచరణాత్మక అనువర్తనాన్ని పెంచడానికి తాము చేతులు కలుపుతున్నట్టు చెప్పారు. వర్ధమాన ఇంజనీర్లను ప్రోత్సహించడం, వారి వ్యవస్థాపక ప్రయత్నాలలో మద్దతు ఇవ్వడం తమ లక్ష్యంగా ఆయన పేర్కొన్నారు.ఇది కేవలం ఒక అవగాహన ఒప్పంద మే కాదని, దీని ద్వారా విద్యార్థులను ఆవిష్కరణ, శ్రేష్ఠత వైపు నడిపిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ వీ.ఆర్.శాస్త్రి ఈ అవగాహనపై హర్షాన్ని వ్యక్తంచేస్తూ, ఇది కేవలం అధికారిక ఒప్పందం కంటే ఎక్కువగా ఉండేలా చూసుకోవడంతో పాటు,విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు– అన్ని స్థాయిలలో దీనిని అమలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నట్టు చెప్పారు. ఈ భాగస్వామ్యం ఈఈసీఈ విభాగంలోనే కాకుండా గీతంలోని అన్ని విభాగాలలో పరిశోధన సంస్కృఎతిని మారుస్తుందని అభిలషించారు. బీ.టెక్. విద్యార్థులకు ప్రాజెక్టులు, ఎం.టెక్. విద్యార్థులకు పరిశోధనా పనిలో మద్దతు ఇవ్వడానికి పైటెక్ సిద్ధంగా ఉందని ప్రొఫెసర్ శాస్త్రి వెల్లడించారు. ఇది విద్యార్థుల నైపుణ్యాలను




పెంపొందించే, సైద్ధాంతిక జ్ఞానాన్ని ఆచరణాత్మక అనువర్తనంతో అనుసంధానించే ప్రత్యక్ష, పనిచేసే అవగాహనా ఒప్పందంగా ప్రొఫెసర్ డీ.ఎస్.రావు అభివర్ణించారు. జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలని, పరిశ్రమ పురోగతికి తగ్గట్టుగా ఎదగాలని ఆయన విద్యార్థులను ప్రోత్సహించారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి స్వాగత వచనాలతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ అవగాహన మేరకు, పైటెక్ గీతంలో ఒక సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ను ఏర్పాటు చేస్తుందని, ఇది శిక్షణ కార్యక్రమాలు, ఇంటర్న్ షిప్ అవకాశాలు, ఎంబెడెడ్ సిస్టమ్ లలో పరిశోధనకు వెసులుబాటు కల్పిస్తుందన్నారు. కార్యక్రమ నిర్వాహకుడు ప్రొఫెసర్ పి.త్రినాథరావు వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ భాగస్వామ్యం గీతంలో విద్యా అనుభవాన్ని మెరుగుపరచడం, వేగంగా అభివృఎద్ధి చెందుతున్న సాంకేతికతకు తగ్గట్టు అభివృఎద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానంతో విద్యార్థులను సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో మాజీ కార్పొరేటర్





హయత్ నగర్, మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో పలుకాలనిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని ఆగమయ్య నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్, బాలాజీ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్, ఎల్లా రెడ్డి కాలనీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ కొప్పుల లతానర్సింహ్మా రెడ్డి హాజరై కేక్ కట్ చేసి మహిళలకు తినిపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు అధికంగా తమ సొంత కృఎషితో, తమ పట్టుదల, ఎంతో ధైర్య సాహసంతో ముందుకు కొనసాగుతూ అన్ని రంగాలలో ముందుంటున్నారని, ఇకపై కూడా అలానే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ సంక్షేమ సంఘ మహిళా మణులు, కాలనీల అధ్యక్షులు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవం



హయత్ నగర్, మేజర్ న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని హయత్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నక్క వెంకటమ్మ యాదవ్, నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్ నక్క శ్రీనివాసయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా టీచర్లను సన్మానించారు. నక్క శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ దేశాన్ని ముందుకు నడిపించడంలో ప్రముఖ పాత్ర వహిస్తారని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.ఇందిర, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓల్డ్ నేరేడ్‌మెట్‌లో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన

## పేదింటి అమ్మాయి పెళ్ళికి 5000/- ఆర్థిక సహాయం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్ మేట్ లో మంగళవారం కార్పొరేటర్ శ్రవణ్, అధికారుల తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పలు చోట్ల నీళ్లు నిలవకుండ ప్యాచ్ వర్క్ చెపట్టాలని ఆయన ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. అఖిల అనే పేద అమ్మాయి వివాహం విషయం తెలుసుకుని ఖర్చుల కోసం తన వంతుగా ఆమెకు 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అంద చేశారు. పెళ్లి తరువువాత కూడా బాగా చదువుకొని, చేతి వృఎత్తుల పని చేసుకోవడం ద్వారా సొంత కాళ్ళ పై నిలబడాలని కార్పొ రేటర్, ఆమెకు సూచించారు. ఈ కార్యక్రమం లో నాయకులు నందుయాదవ్, మురళీ గౌడ్, సునీల్ యాదవ్, శ్రీశైలం, కిషన్, రాంచందర్, మల్లేష్, బబ్లూ, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# చోరీ కేసును ఛేదించిన పోలీసులు




హయత్ నగర్, మేజర్ న్యూస్: ఓ వృఎద్ధురాలిని బెదిరించి చోరీకి పాల్పడిన ఘటన లు పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. పోలీసులు మంగళవారం కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సోమవారం ఉదయం నాగుల పోలీస్ స్టేషన్ పరిధిలో మరిపల్లి గ్రామంలో ఓ ముసలావిడ వద్ద నుంచి పుస్తెలతాడు చోరీ చేసి వెళ్ళిపోయాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఏసిపి కృఎష్ణయ్య ఆదేశాలతో రెండు బృఎందాలుగా ఏర్పడి సీసీ కెమెరాలు ఆధారంగా చేసుకుని నిందితుడిని పట్టుకొని గోల్డ్ రికవరీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం లక్ష్మి తండా కు చెందిన భూక్య శ్రీనివాస్ ఈ చోరీకి పాల్పడినట్లు తెలిపారు. రిమాండ్ కు తరలించామని చెప్పారు. 24 గంటల్లో వేసి ఛేదించిన నాగోల్ పోలీస్ స్టేషన్ సిఐ సూర్య నాయక్, సిబ్బందిని డిసిపి, ఏసీబీ అభినందించారు.



# నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించండి : ప్రసాద్ రాజు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో వాటర్ వర్క్స్ డీజీఎం ని కలిసి నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, అలాగే అనైతిక బిల్లులపై మంగళవారం వినతిపత్రం ఇవ్వడం జరిగినది. బాచుపల్లి 21వ డివిజన్ సాయి నగర్ తో పాటు వివిధ కాలనీలలో కొన్ని వాటర్ మీటర్లకు గత 4 సంవత్సరాలుగా బిల్లులు పంపిణీ చేయకుండా ఇప్పటివరకు ఉన్న బకాయిలను ఒకేసారి చెల్లించవలసిందిగా బిల్లులు పంపడం జరిగినదని, నిరుపేదలు నివసించే ఇటువంటి ప్రాంతాలలో ఈ విధంగా ఒకేసారి బిల్లులు ఇచ్చి పేదవాడి నడ్డి విరిచే ప్రయత్నం జరిగిందన్నారు. మరోపక్క గత నాలుగు సంవత్సరాలుగా నిత్యం నీటి సరఫరా లేకపోవడం సాయి నగర్, రాజీవ్ గాంధీ నగర్, ఇందిరమ్మ కాలనీలలో నిరుపేదలు నివసించే ఇలాంటి మరికొన్ని ప్రాంతాలలో గత కొన్ని సంవత్సరాలుగా నీటి కొరతతో ఇబ్బందులు పడుతూనే ఉన్నారని తెలిపారు. తగినంత నీటి సరఫరా లేకపోవడం వలన డబ్బులు చెల్లించి టాంకర్లను తెచ్చుకోవడం జరుగుతుందని, దానికి తోడు ఇప్పుడు ట్యాంకర్ల డబ్బు చెల్లింపుతో పాటు నీటి సరఫరా చేయకుండా గత నాలుగు సంవత్సరాల బిల్లులు ఒకటేసారి కట్టవలసిన పరిస్థితి రావడంతో కాలనీవాసులు ఆందోళనకు గురి అవుతున్నారన్నారు. వెంటనే అధికారులు నిద్రలేచి జరిగిన పొరపాటును గుర్తించి బాచుపల్లిలో గల కాలనీలలో పేదలు ఉండే ఇటువంటి ప్రాంతాలలో నీటి బిల్లులను రద్దుచేసి కాలనీవాసులకు ఊరట కల్పించాలని కోరారు. రాబోవు రోజుల్లో ఇటువంటి పొరపాట్లు జరగకుండా పేదలు ఉండే ప్రాంతాలలో తగినంత నీటిని ఉచితంగా సరఫరా చేసి నీటి ఇబ్బందుల నుంచి శాశ్వత పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులను, ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అశోక్ నాయక్, నారాయణమూర్తి, ఉదయ్ కిరణ్, గోపతి సురేష్, కార్తీక్, పావని రెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం మానేయాలని మల్కాజిగిరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన

**సర్దార్ పటేల్ నగర్ లోని కూరగాయల మార్కెట్ లో 500 వస్త్ర సంచుల పంపిణీ**





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: సుదర్శన ప్రభాత్ ఉద్యోగి శాఖ, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మల్కాజిగిరి ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం సర్దార్ పటేల్ నగర్ లోని కూరగాయల మార్కెట్ లో 500 వస్త్ర సంచు లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ రీజియన్ ఛైర్ పర్సన్ జీడి.బాల చందర్ గౌడ్ మాట్లాడుతూ...పర్యావరణానికి హని కల్గించే ప్లాస్టిక్ కవర్స్ వినియోగాన్ని ప్రతి ఒక్కరూ మానేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకం భూమాతకు శాపమని, దీనిని వాడటం మానేసి, భావితరాల వారికి ఆహ్లాదకరమైన వాతావరణం అందించాల్సిన బాధ్యత మనందరిపైఉందన్నారు. ప్లాస్టిక్ కవర్స్ వినియోగం మానేసి క్లాత్ సంచులను వినియోగించాలని బాలచందర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# శివ పార్వతి పంచలోహ విగ్రహాలను దొంగిలించిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసిన ఎస్.ఆర్.నగర్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఎస్.ఆర్.నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీవినాయక దేవాలయంలో జరిగిన చోరీ కేసును స్థానిక పోలీసులు ఛేధించి,ఇద్దరు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి రెండు శివపార్వతి పంచలోహ విగ్రహాలు,ఓ శ్రీసత్యనారాయణస్వామి విగ్రహాలను స్వాధీనం చేసుకుని,మంగళవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్.ఆర్.నగర్ డివిజన్ ఏ.సి.పి. పి. వెంకటరమణ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి....బంజారహిల్స్ ఎన్‌బిటినగర్‌కు చెందిన ఆదిదాల స్వర్ణ (29),ఇదే ప్రాంతానికి చెందిన జె. పావనీ (26)లుకల్సి ఎస్.ఆర్.నగర్‌లోని శ్రీవినాయక దేవాలయంలోనున్న విగ్రహాలను చోరీచేసి,తప్పించుకుని తిరుగుతున్నారు. అయితే,వీరి కుటుంబంలోనివారు తరచుగా అనారోగ్యంకు గురికావడం,మృతి చెందడంవంటి సంఘటనలు చోటుచేసుకోవడంతో, ఏ-1 ఓ బాబాను సంప్రదించగా, ఆ బాబా,పంచ లోహ విగ్రహలతో ప్రత్యేక పూజలు నిర్వహించాలని సూచించారు. అందుకు ఆమెవద్ద తగినంత డబ్బులు లేకపోవడంతో, ఏ-2తోకల్సి ఏదైనా దేవాలయంలోకి చొరబడి,పంచలోహ విగ్రహన్ని దొంగిలించి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తే, తమ కష్టాలన్ని తీరిపోతాయని నిర్ణయించుకుని,శ్రీవినాయక దేవాలయంలోకి ప్రవేశించి, పంచలోహ విగ్రహాలను చోరీచేసిన పరారయినట్లు ఏ.సి.పి. తెలిపారు. ఈ చోరికి సంబంధించిన విషయాన్ని ఈనెల 8వ తేదిన రాత్రి ఆలయంలోనున్న శివపార్వతి పంచలోహ విగ్రహాలు ఇతర విగ్రహాలు చోరీకి గురిఅయినట్లు ఆలయ ఏగ్జిక్యూటీవ్ ఆఫీసర్ ఎస్.నరేందర్‌రెడ్డి, ఆలయ ప్రీస్ట్ పి. నవీన్‌కుమార్‌లు ఎస్.ఆర్.నగర్ పోలీస్‌స్టేషన్‌లో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును స్వీకరించిన ఎస్.ఆర్.నగర్ పోలీసులు అన్ని వైపుల తమ విచారణను చేపట్టి, ఏట్టకేలకు ఇద్దరు అనుమానితులను అదుపులోకి ప్రశ్నించగా, ఆ ఇద్దరు దేవాలయంనుంచి పంచలోహ విగ్రహాలను చోరీ చేసింది తామేనంటూ పోలీసుల విచారణలో ఒప్పుకోవడంతో,వారిద్దరిని అరెస్టుచేసి,వారివద్దనుంచి రెండు పంచలోహ విగ్రహాలు,శ్రీసత్యనారాయణస్వామి విగ్రహలను స్వాధీనం చేసుకున్నట్లు ఏ.సి.పి. వెంకటరమణ తెలిపారు. ఈకేసును వెస్ట్ జోన్ డి.సి.పి. ఎస్.ఎం.విజయ్‌కుమార్ పర్యవేక్షణలో ఏ.సి.పి. పి. వెంకటరమణ ఆధ్వర్యంలో ఎస్.ఆర్.నగర్ ఇన్‌స్పెక్టర్ టి. శ్రీనాథ్‌రెడ్డి,డి.ఐ.ఎం. గోపాల్,డి.ఎస్.ఐ. వై.సురజ్,క్రైమ్ సిబ్బంది ఎం.వి. రమణమూర్తి,పి.మురళికృష్ణ,సిహెచ్.వాసులు ఈ కేసును ఛేధించడంలో కీలక పాత్రను పోషించారు.

# నకిలీ వంట నూనెలపై టాస్క్‌ఫోర్స్ దాడి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃవైయిట్‌నర్‌తో వంటనూనె డబ్బాలమీదనున్న ఏక్స్‌పైరీ తేదిలను చెరిపివేసి లేటెస్ట్ తేదిలు వేయించి, మార్కెట్‌లో వంట నూనె డబ్బాలను అమ్ముతున్న ఓ నిందితుడిని సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుని,అతనివద్దనుంచి మొత్తం 1014 లీటర్ల ఫ్రెష్ హార్ట్ వంట నూనెల డబ్బాలతోపాటు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు నగర టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....కాచిగూడకు చెందిన ఆశోక్‌కుమార్ అగర్వాల్ (51)ఇతను శ్రీగనేష్ బాలాజీ లక్కాదాతార్ ఆయిల్ పేరుతో దుకాణాన్ని నడుపుతున్నాడు. ఇదిలా ఉండగా, ఫ్రెష్ హార్ట్ బ్రాండ్ స్టిక్కర్లను తన కంపెనీ డబ్బాలకు పెట్టించినట్లు,ఏలాంటి ఏక్స్‌పైరి డేట్ లేకండా స్టిక్కర్లను అతికించి, నకిలీ బ్రాండ్ గడువు ముగిసిన వంట నూనెను మహబూబ్ మాన్షన్‌లోగల ఓ దుకాణంలో అమ్ముతుండగా,తమకు లభించిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు దుకాణంపై దాడి చేసి, రూ.1,90,000ల విలువగల 1014 లీటర్ల నకిలీ బ్రాండ్ వంట నూనె డబ్బాలను స్వాధీనం చేసుకుని, నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు అదనపు డి.సి.పి. తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు,ఎస్.ఐ.లు పి. సాయిరాం,ఎస్.కె.కవిఉద్దీనఎం.మధు,పి.సి.లు పి.ఎన్.శ్రీకాంత్,ఫుడ్ సెఫ్ట్ ఆఫీసర్,మలక్‌పేట్ బల్దియా సర్కిల్-6 అధికార సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీలకు అండగా కాంగ్రెస్ :మహేష్ కుమార్ గౌడ్



ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :బలహీనవర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ వల్లే సాధ్యం అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.కుల గణన కాంగ్రెస్ సాహసోపేత చర్య అన్నారు.తెలంగాణ లో బీసీ లకు సువర్ణావకాశం కాంగ్రెస్ వల్లే సాధ్యమన్నారు.బీసీలు ఐక్యంగా ఉండాలని కులాలుగా విడిపోవద్దని సూచించారు.ఆరెకటిక మహాసభ రవీంద్ర భారతి లో జరిగింది.కాంగ్రెస్ సంక్షేమ పథకాలు గొప్పవని అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.ఆరె కటికల ఇబ్బందులు తనకు తెలుసున ని అన్నారు.అరేకటిక ల డిమాండ్లను పరిష్కరిస్తామన్నారు.రాజకీయంగా ఎదిగేందుకు స్థానిక సంస్థల్లో అర్ కటికలు పోటీ చేయాలని కోరారు.అరే కటికలకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. అరెకటికలు తమ పిల్లలను చదివించాలని అన్నారు.

# ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన రాకేశ్ ముదిరాజ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన రాకేశ్ ముదిరాజ్ మంగళవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి నూతనంగా ఎన్నికైన సభ్యులకు కృాఎతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.ఎస్.యు.ఐ పటిష్టతకు కృాఎషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ భరత్ గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొర అరుణ్, వర్ధన్ కుమార్ ఎన్.ఎస్.యు.ఐ నాయకులు పాల్గొన్నారు.

# ముగ్గురు అంతర్‌రాష్ట్ర గంజాయి రవాణాదారులను అరెస్టు చేసిన సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్-హుస్సేనీ ఆలం పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్,హుస్సేనీఆలం పోలీసులుకల్సి ముగ్గురు అంతర్‌రాష్ట్ర గంజాయి నిందితులను అరెస్టు చేసి,వారివద్దనుంచి 30.70 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ అదనపు డి.సి.పి. అందె శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.....హుస్సేనీఆలం ముర్తీచౌక్‌కు చెందిన మహ్మద్ యాసీన్ (42),ఓడిశాకు చెందిన గోపాల్ ఖారా (19),ఉత్తమ్ తామెల్ (19)లుకల్సి సునాయాసంగా డబ్బులు సంపాదించుకునేందుకు విశాఖపట్నం అరకునుంచి తక్కువ ధరకు గంజాయిని దిగుమతి చేసుకుని, అధిక ధరకు నగరంలోని తమకు తెలిసిన వారికి అమ్మేవారు. విశ్వాసనీయమైన సమాచారం మేరకు తమ పోలీసులు హుస్సేనీఆలం పోలీస్ స్టేషన్ పరిధిలో మగ్గురు నిందితులు గంజాయిని రవాణా చేసేందుకు ప్రయత్నించగా,వారిని పట్టుకుని,విచారించగా,వారివద్ద ఏకంగా 30.70 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు,దీని విలువ రూ.11,30,000లవరకు ఉంటుందని అదనపు డి.సి.పి. తెలపారు. ఈకేసును ఇన్‌స్పెక్టర్ ఎస్. సైదులు,హుస్సేనీఆలం ఇన్‌స్పెక్టర్ ఎస్.సురేందర్,ఎస్.ఐ.లు పి. సాయిరాం,ఎం.మధు,ఎస్.కె.కవిఉద్దీన్,టాస్క్‌ఫోర్స్,పి.ఎస్. స్టాప్ పాల్గొన్నారు.

# బల్కంపేట ఎల్లమ్మ ఆలయానికి మహర్దశ

**• ఆలయాభివృద్ధికి ప్రసాద్ పథకం నిధులు • రూ. 4.21 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు**






అమీర్ పేట,మేజర్ న్యూస్:తెలంగాణలో ప్రముఖ దేవాలయాల్లో బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం ఒకటి.జాతీయ అంతర్జాతీయ ప్రముఖులు సైతం అమ్మవారి భక్తులే అనడంలో ఆశ్చర్యం లేదు.ప్రతి ఏడాది బోనాలు,అమ్మవారి కల్యాణోత్సవం,బ్రహ్మోత్సవాలను కన్నుల పండువగా నిర్వహిస్తారు.లక్షలాది మంది భక్తులు వేడుకలకు హాజరవుతూ ఉంటారు.అయితే అరకొర వసతుల కారణంగా పలుమార్లు భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు.అభివృాఎద్ధి పనులు ఒక అడుగు ముందుకు పడితే పది అడుగులు వెనక్కు పడుతున్నాయి.ఈ నేపథ్యంలో కేంద్ర పర్యాటక శాఖ కీలక నిర్ణయం తీసుకుంది.దేవాలయ రూపురేఖలను మార్చాలని నిర్ణయించింది.అందులో భాగంగా ఆలయాల అభివృాఎద్ధి,టెంపుల్ టూరిజం కోసం కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న 'ప్రసాద్' పథకం కింద బల్కంపేట ఎల్లమ్మ దేవాలయ అభివృాఎద్ధికి నిధులను కేటాయించింది.ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్ స్వయంగా ఎక్స్ వేదికగా మంగళవారం వెల్లడించారు.ప్రసాద్ స్కీం ద్వారా రూ. 4.21 కోట్ల వ్యయంతో అభివృాఎద్ధి పనులు చేపట్టనున్నట్లు తన పోస్టులో పేర్కొన్నారు. ఒకేసారి 200 మందికి పైగా వసతి కల్పించే ఆధునిక సౌకర్యాలతో కూడిన 3 అంతస్తుల అన్నదాన భవనాన్ని అభివృాఎద్ధి చేస్తామని ప్రకటించారు .ఆలయాల అభివృాఎద్ధికి, ఆధ్యాత్మికతకు నరేంద్ర మోదీ నేతృాఎత్వంలోని కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సదర్భంగా వెల్లడించారు.ప్రసాద్ పథకంలో బల్కంపేట ఎల్లమ్మ ఆలయాన్ని చేర్చటంపై కేంద్ర మంత్రి,బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.రేణుకా ఎల్లమ్మ ఆలయ అభివృాఎద్ధి ప్రాజెక్టుకు నిధులు కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోదీ,కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షేకావత్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.కేంద్ర నిర్ణయం ద్వారా భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని చెప్పారు.నగరంలో ఆలయ ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడటానికి కూడా కేంద్ర నిర్ణయం దోహదపడుతుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం,దేవాలయాల అభివృాఎద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఎల్లమ్మ దేవాలయాన్ని అభివృాఎద్ధి చేయడానికి భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# మరమ్మతులు పూర్తి.. యథాతథంగా నీటి సరఫరా



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి ):ఓల్డ్ బాంబే హైవేలోని ముఘల్ రెస్టారెంట్ వద్ద 1500 ఎంఎం డయా పీఎస్సీ పంపింగ్ మెయిన్ కు మరమ్మతులు పూర్తయ్యాయి. జలమండలి అధికారులు నిరంతరాయంగా పనిచేసి సోమవారం అర్ధరాత్రి సమయంలో మరమ్మతులు పూర్తి చేశారు. తెల్లవారుజామున ఆయా రిజర్వాయర్లలోకి నీటి సరఫరా జరగ్గా.. ఉదయం నుంచి మొదటగా ఆన్ లైన్ సప్లై చేశారు. తర్వాత డిస్ట్రిబ్యూషన్ రిజర్వాయర్లకు సరఫరా పునరుద్ధరించారు.ఈ నేపథ్యంలో ఎండీ అశోక్ రెడ్డి హైదర్ నగర్ రిజర్వాయర్ ను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. షట్ డౌన్ వల్ల నీటి సరఫరా నిలిచి పోయిన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేశామని.. భారీ పైపు కావడం, 30 ఏళ్ల క్రితం నాటి పైపు కాబట్టి పనులు కాస్త ఆలస్యం అయ్యాయన్నారు. అయినా జలమండలి టెక్నికల్ టీమ్ సలహాలు, సూచనలతో వెల్డింగ్ సంబంధించిన యంత్రాలు, పనిముట్లు, నిర్మాణ సామగ్రిని అప్పటికే సమకూర్చుకుని పనులు పూర్తి చేశామని పేర్కొన్నారు. పనులు చేసి నీటి సరఫరాను పునరుద్ధరించిన ట్రాన్స్ మిషన్ అధికారులు, సిబ్బందిని ఎండీ ప్రశంసించారు. లీకేజీ వల్ల ప్రభావితమైన వాటిల్లో ఇంకా ఏ ప్రాంతానికైనా నీటి సరఫరా జరగకపోతే ట్యాంకర్ల ద్వారా సప్లై చేయాలని సూచించారు.అనంతరం రిజర్వాయర్ ప్రాంగణంలోని క్వాలిటీ అస్యూరెన్స్ వింగ్ (క్యూఏటీ) ల్యాబ్ ను సందర్శించారు. అక్కడి సిబ్బందితో మాట్లాడి నీటి నాణ్యత పరీక్ష వివరాలు అడిగి తెలుసుకున్నారు. టెస్టింగ్ విధానాల్లో టెక్నాలజీని వాడుకోవాలన్న ఆయన.. టెస్టుల ప్రక్రియను మరింత సులభతరం చేయడానికి లేటెస్ట్ టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. అప్ గ్రేడ్ చేయడానికి కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. తర్వాత అక్కడే ఉన్న స్టాఫ్ కాలేజ్ బిల్డింగ్, ట్రైనింగ్ సెంటర్, లైబ్రరీ, క్లాస్ రూములను పరిశీలించారు. అవసరమైన భవనాలకు రిపర్లే చేయాలన్నారు. తర్వాత ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ ను ఎండీ సందర్శించారు. బుకింగ్, పెండెన్సీ సరళిని అడిగి తెలుసుకున్నారు. లీకేజీ ఘటన వల్ల ఈ ప్రాంతంలో 265 ట్రిప్పులు పెండింగ్ లో ఉన్నాయని అధికారులు ఎండీకి తెలుపగా.. వాటిని 12 గంటల్లో క్లియర్ చేయాలని ఆదేశించారు. అవసరమైతే అదనపు సిబ్బందితో రెండు షిఫ్టుల్లోనూ పనిచేయాలని సూచించారు. ఫిల్లింగ్ పాయింట్ వద్ద నీరు వృాఎథాగా పోతుంటే.. అవి ఇంకుడు గుంతల్లోకి పంపేలా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఫిల్లింగ్ పాయింట్ల వద్ద సీసీ ఫ్లోరింగ్ చేయాలని, ప్రత్యేకమైన నిచ్చెన లాంటి ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఎన్సీ, డైరెక్టర్ ఆపరేషన్స్-2 వీఎల్.ప్రవీణ్ కుమార్, టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎంలు అరవింద రెడ్డి, నారాయణ, జీఎంలు, ఓ అండ్ ఎం, ట్రాన్స్ మిషన్ అధికారులు పాల్గొన్నారు.

# నీటి సరఫరాలో అంతరాయం.. సివరేజ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోండి

**జలమండలి శాఖ అధికారులకు కార్పొరేటర్ సీఎన్.రెడ్డి సూచన**



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. డివిజన్ ప్రజలకు నీరు అలాగే సివరేజ్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలను తీసుకోవాల్సిన అవసరముందని స్థానిక కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు సీఎన్.రెడ్డి జలమండలి శాఖ అధికారులకు సూచించారు. ఈ మేరకు ఆ శాఖ అధికారుల తోమంగళవారం తన కార్యాలయంలో సీఎన్.రెడ్డి సమావేశం నిర్వహించి డివిజన్ పరిధిలో ఎక్కడెక్కడ నీటి సమస్య ఉంది, ఏఏ బస్తీలో సివరేజ్ పైప్‌లైన్ సమస్యలు ఉన్నాయి అన్న విషయంపై సంబంధిత శాఖ అధికారులతో చర్చించి నీటి సరఫరాలో అంతరాయం కలగకుండా అలాగే మురుగు నీరు పారడానికి ఇబ్బందులు కలుగుతున్న చోట పైప్‌లైన్‌కు మరమత్తులు చేయడంతో పాటు అవసరమైన చోట నూతన పైప్‌లైన్ ఏర్పాటుకు ఎస్టిమేషన్లు సిద్ధం చేయాలని సీఎన్.రెడ్డి అధికారులను కోరారు. అనంతరం సీఎన్.రెడ్డి మాట్లాడుతూ ఎండా కాలం కావడంతో ఎదురుకాబోతున్న నీటి సరఫరా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించామన్నారు. రాబోవు రోజులలో డివిజన్ ప్రజలకు నీటి సమస్య అలాగే సివరేజ్ సమస్యలు ఉత్పన్నం కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని సీఎన్.రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి శాఖ మేనేజర్లు రాజేందర్, సూర్యప్రకాష్ , జయప్రకాష్ , ప్రేంకుమార్, పలువురు కాంగ్రేస్ కాంగ్రేస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## యూసఫ్ గూడ శ్రీ చైతన్య బ్రాంచ్‌లో ఫ్యామిలీ బ్లూమ్ వేడుకలు





హైదరాబాద్, మేజర్‌న్యూస్: శ్రీ చైతన్య యూసఫ్ గూడ బ్రాంచ్‌లో ఫ్యామిలీ బ్లూమ్ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థుల్లో మన సంస్కృతి సాంప్రదాయం కుటుంబ విలువలు పట్ల అవగాహన కల్పించి భావితరాలకు ఉత్తమ విద్యతోపాటు ఉత్తమ విలువలను కలిగిన ఉత్తమ పౌరులను అందించాలని శ్రీ చైతన్య ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని ప్రిన్సిపాల్ నీలా అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేసి బహుమతులు ఇచ్చి వారి ప్రేమను తెలియపరిచారు. తల్లిదండ్రులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారి పిల్లలకు ఉత్తమ విద్యతో పాటు ఉత్తమ విలువలు నేర్పిస్తున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యం వారికి కృతజ్ఞతలు తెలియజేసి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం శివరామకృష్ణ, ఆర్ఐ అనిత ప్రిన్సిపాల్ నీలా, అకాడమిక్ డీన్ రమేష్, ఎస్ ఇంచార్జ్ సరోజ, సి ఇంచార్జ్ శిరీష, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**కూన శ్రీశైలం గౌడ్**



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజల స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు,వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఎల్లవేళలా ప్రజల సంక్షేమం కోసం, నియోజకవర్గం అభివృాఎద్ధి కోసం తోడ్పడుతానన్నారు. ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరించడానికి నిరంతరం కృాఎషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

అల్వాల్, ఉప్పల్

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌చార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# హైదరాబాద్‌లో 200వ సింపోలో టైల్స్ బాత్‌వేర్ షోరూమ్ ప్రారంభం




## తన ఉనికిని బలోపేతం చేసుకుంటోన్న సింపోలో టైల్స్ బాత్‌వేర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారతీయ సిరామిక్ పరిశ్రమలో అగ్రగామి అయిన సింపోలో టైల్స్ బాత్‌వేర్, 12-36, /1, సతంరాయ్, శంషాబాద్, హైదరాబాద్, తెలంగాణ-501218 వద్ద తన కొత్త సెఫర్ డిజైన్స్ 200వ డిస్‌ప్లే గ్యాలరీని విజయవంతంగా ప్రారంభించింది. 11,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఈ అత్యాధునిక డిస్‌ప్లే సెంటర్ ద క్షిణ భారతదేశంలో ప్రీమియం టైలింగ్ సొల్యూషన్స్‌కు ప్రధాన గమ్యస్థానంగా మారనుంది.
కొత్తగా ప్రారంభించబడిన డిస్‌ప్లే సెంటర్ సింపోలో యొక్క బెస్ట్‌సెల్లింగ్, తాజా ఉత్పత్తులను ప్రదర్శిస్తుం. వీటిలో లార్జ్-ఫార్మాట్స్ సెంటెర్గ్కాంపాక్ట్సర్ఫేస్లు, 16/20 అవుట్ డోర్ టైల్స్, కిచెన్ ప్లాట్‌ఫామ్ టైల్స్, గ్లేజ్డ్‌విట్రిఫైడ్ టైల్స్,( వాల్‌టైలస్,) విప్లవాత్మక స్ట్రాంగ్ ఎక్స్‌ఫర్‌మేస్ ఉన్నాయి. ఈ కేంద్రం గ్లిమ్మెర్‌టెక్ పోష్‌సర్ఫేస్ మెరుగుదలలను కలిగి ఉన్న రికో-2.0 కలెక్షన్‌ను కూడాహైలైట్ చేస్తుంది.
సింపో లోటైల్స్ బాత్ వేర్ యొక్క ఫ్రెష్ ఫర్ మి దపాస్ట్ థీమ్ చరిత్రను ఆధునిక కార్యాచరణ జావుగా మిళితం చేస్తుంది. కొత్తగా ప్రారంభించబడిన పోష్+ ఉపరితలం అధిక ట్రాఫిక్ ఉన్న ప్రదేశాలకు 10 రెట్లు ఎక్కువ మన్నికను అందిస్తుంది. కీలక సేకరణలు గ్లిఫ్లోజెన్, ఆల్చిమియా, వెనిట్టో, స్పార్కో, మార్మోరికా, బసాల్టినో రాక్‌డెక్ మన్నిక సౌందర్యాన్ని పునర్నిర్వచించాయి. ఈ ప్రత్యేకమైన సేకరణ ఇప్పుడుహైదరాబాద్ డిస్‌ప్లే సెంటర్లో అందుబాటులో ఉంది.
సౌందర్యానికి, నాణ్యతకు పేరుగాంచిన హైదరాబాద్ నగరంలో మాకొత్త డిస్‌ప్లే సెంటర్‌ను ప్రారంభించడం మాకు గర్వకారణం అని సింపోలో గ్రూప్స్ ఎండి జితేంద్ర అఘార అన్నారు. పరిశ్రమ యొక్క అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా వినూత్నమైన అధిక-నాణ్యత గల సిరామిక్ సొల్యూషన్లను అందించడంలో మానిబద్ధతకు ఈ ప్రారంభం నిదర్శనం. మా వృద్ధి వ్యూహంలో భాగంగా, మేము భారతదేశం అంతటామా అడుగుజాడలను నిరంతరం విస్తరిస్తున్నాము. అత్యాధునిక సాంకేతికత స్థిరమైన తయారీ పద్ధతులలో పెట్టుబడి పెడుతున్నాము. రూ. 350 కోట్ల పెట్టుబడితో తిరుపతిలో మా రాబోయే నాయుడుపేట ప్లాంట్, మాఉత్పత్తిని స్కేల్ చేయడం, ప్రీమియం టైలింగ్ సొల్యూషన్స్ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంలో కీలకమైన అడుగు. సింపోలోలో, డిజైన్ ఎక్సలెన్స్, మన్నిక కస్టమర్ అనుభవంలో కొత్తబెంచ్ మార్క్‌ల సెట్ చేయాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. సిరామిక్ పరిశ్రమలో మార్కెట్ లీడర్‌గా మాస్థానాన్ని బలోపేతం చేస్తాము.
ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ తల్లా కృష్ణారెడ్డి (జిఎం - ఎపిటిజి), ఈ కొత్త డిస్‌ప్లే సెంటర్ ప్రారంభంతో మేము హైదరాబాద్‌కు అసమానమైన టైల్ షాపింగ్ అనుభవాన్ని తీసుకువస్తున్నాము. గృహ యజమానులు. ఆర్కిటెక్ట్‌లు, డిజైనర్లు వాస్తవ ప్రపంచ నేపథ్యంలో మా అత్యుత్తమ సేకరణలను అన్వేషించడానికి ఎంచుకోవడానికి సహాయపడటానికి ఈ స్థలం రూపొందించబడింది.
అదనంగా సింపోలో టైల్స్‌బాత్‌వేర్ తిరుపతిలోని నాయుడుపేట ప్లాంట్‌లో రూ. 350 కోట్లు పెట్టుబడిపెట్టింది. ఇది 83 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఈ ప్రాజెక్ట్ 25లో కార్యకలాపాలు ప్రారంభించనుంది, రాబోయే రెండేళ్లలో దాని ఉత్పత్తి సామర్థ్యాన్ని సంవత్సరానికి 13.2 మిలియన్ చదరపు మీటర్లకు పెంచాలని ప్రణాళికలు వేస్తున్నారు. ప్రజలు, పరిశ్రమపై ప్రభావం
హైదరాబాద్‌లో కొత్తగా ప్రారంభించబడిన సింపోలో డిస్‌ప్లే సెంటర్ నిర్మాణ, ఇంటీరియర్ డిజైన్ పరిశ్రమలలోని వినియోగదారులకు, నిపుణులకు గణనీయమైన ప్రయోజనాలను అందిస్తుంది:
మెరుగైన యాక్సెస్ సిబిలిటీ హైదరాబాద్, సమీప ప్రాంతాలలోని గృహ యజమానులు, ఆర్కిటెక్ట్‌లు, ఇంటీరియర్ డిజైనర్లు,బిల్డర్లు ఇప్పుడు సింపోలో యొక్క ప్రీమియం శ్రేణి టైల్స్, శానిటరీ వేర్‌కు ప్రత్యక్ష ప్రాప్యతను కలిగి ఉన్నారు.
ఇమ్మర్సివ్ అనుభవం:అత్యాధునిక మాక్-అప్ డిస్‌ప్లేలు కస్టమర్ వివిధ వాస్తవ-ప్రపంచ సెట్టింగ్‌ల లోటైల్ అప్లికేషన్లను దృశ్యమానం చేయడానికి అనుమతిస్తాయి. సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవడాన్ని నిర్ధారిస్తాయి.
వినూత్న పరిష్కారాలు: పరిశ్రమ నిపుణులు స్ట్రాంగ్ ఎక్స్‌ఫర్‌మేస్ టెక్నాలజీ రికో-2.0 సేకరణతో సహా టైలింగ్ ఆవిష్కరణలలో తాజా వాటిని అన్వేషించవచ్చు. ఇవి ఉన్నతమైన సౌందర్యం మన్నికను అందిస్తాయి.
నిపుణుల మార్గదర్శకత్వం: డిస్‌ప్లే సెంటర్ నిపుణుల సంప్రదింపులకు కేంద్రంగా పనిచేస్తుంది, కస్టమర్లు వారి నిర్దిష్ట ప్రాజెక్ట్ అవసరాలకు అనుగుణంగా ఉత్తమ పరిష్కారాలను ఎంచుకోవడంలో సహాయపడుతుంది.
స్థానిక పరిశ్రమకు ప్రోత్సాహం: హైదరాబాద్‌లో సింపోలో వంటి ప్రముఖ జాతీయ బ్రాండ్ ఉండటం మార్కెట్ ప్రమాణాలను పెంచుతుంది, టైలింగ్, గృహాలంకరణ పరిశ్రమలో ఆరోగ్యకరమైన పోటీ, ఆవిష్కరణలను పెంపొందిస్తుంది.
ఈ విస్తరణతో, సింపోలో టైల్స్ బాత్‌వేర్ సిరామిక్ పరిశ్రమలో ట్రెండ్ సెట్టర్‌గా తనస్థానాన్ని బలోపేతం చేసుకుంటూ, సౌందర్యం, కార్యాచరణ, మన్నికను మిళితం చేసే అసమానమైన డిజైన్ పరిష్కారాలను అందిస్తోంది.

# ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్ (ఎల్‌ఐడి)పై ఆస్పైర్ 2025ను నిర్వహించిన అపోలో హాస్పిటల్స్




హైదరాబాద్, మేజర్‌న్యూస్: విజయవంతంగా ఆస్పైర్ అపోలక్ష సింపోజియం ఆన్ పల్మనరీ ఇంటర్వెన్షన్స్ అండ్ రెస్పిరేటరీ ఎక్సలెన్స్-2025ను అపోలో హాస్పిటల్స్ నిర్వహించింది. హైదరాబాద్‌లోని హైటెక్ సిటీలో ఉన్న హోటల్ అవాసా హోటల్‌లో ఈకార్యక్రమం జరిగింది. భారత దేశంలో దాదాపు 4-8లక్షల మంది ప్రభావితం చేస్తోందని అంచనా వేస్తోన్న ఇంటర్‌స్టీషియల్ లంగ్ డిసీజ్‌పై కార్యక్రమం దృష్టి పెట్టింది. పెరుగుతున్న వాయు కాలుష్యం, వృత్తిపరమైన ప్రమాదాలు, ఆలస్యంగా రోగనిర్ధారణ చేయడం వలన ఈ సమస్య వేగంగా పెరుగుతోంది. బ్రోంకోస్కోపిక్ సాంకేతికతలు, హైరిజల్యూషన్ ఇమేజింగ్, ఐఎల్‌డి గుర్తింపును మెరుగుపరుస్తున్న బయోమార్కర్-ఆధారిత డయాగ్నస్టిక్స్‌లో పురోగతిని చర్చించడానికి పల్మనాలజిస్ట్‌లు, రుమటాలజిస్టులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులను ఆస్పైర్ 2025 ఒకచోట చేర్చింది. భారతదేశంలో ఐఎల్‌డి నిర్వహణను రూపొందిస్తున్న యాంటిఫైబ్రోటిక్ ఔషధాలు, బయోలాజిక్స్‌తో సహా కొత్త ఔషధ సంబంధమైన చికిత్సలను కూడా నిపుణులు పరిశీలించారు. ఆస్పైర్ 2025లో అంతర్జాతీయ, జాతీయ వైద్య నిపుణులు పాల్గొన్నారు. వీరిలో వాషింగ్టన్ విశ్వవిద్యాలయం, వాషింగ్లన్ సెంటర్‌లోని సెంటర్ ఫర్ ఇంటర్‌స్టీషియల్, లంగ్ డిసీజెస్ (ఐఎల్‌డి) డైరెక్టర్ అండ్ కో డైరెక్టర్-స్క్లెరోడెర్మా క్లినిక్ డాక్టర్ గణేష్ రఘు, సిన్సినాటి విశ్వవిద్యాలయంలోని ఇంటర్‌స్టీషియల్, లంగ్ డిసీజ్ ప్రోగ్రామ్‌లోని మెడిసిన్ ప్రొఫెసర్ డాక్టర్ నిశాంత్‌గుప్తా, యుఎస్‌ఏలోని హూస్టన్, టెక్సాస్‌లోని బేలర్ కాలేజ్ వాషింగ్టన్ విశ్వవిద్యాలయం, వాషింగ్టన్ మెడికల్ కాలేజ్ ఆఫ్ మెడిసిన్‌లో పల్మనాలజీ సమస్యల కోసం ఎండోడ్ ప్రొఫెసర్ డాక్టర్ కల్పలత గుంటుపల్లి, చెన్నైకి చెందిన డాక్టర్ నరసింహన్ ఆర్, న్యూఢిల్లీకి చెందిన డాక్టర్ దీపక్ తల్వార్, చెన్నైకి చెందిన డాక్టర్ టి. సుధీర్, ముంబైకి చెందిన డాక్టర్ అమిత నేనే, హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ బికెఎస్ శాస్త్రి, డాక్టర్ ఎజికె గోఖలే, కొచ్చికి చెందిన డాక్టర్ పద్మనాభ, షెనాయ్ ఉన్నారు. డాక్టర్ సౌమ్య పరిమి, డాక్టర్ విజయ్‌కుమార్ చెన్నంశెట్టి, డాక్టర్ సాయిప్రవీణ్ హరనాథ్, డాక్టర్ శ్రీకర్ దరిశెట్టి, డాక్టర్ బట్టు చైతన్య, డాక్టర్ చంద్రకాంత్ తార్కే, డాక్టర్ ప్రద్యుత్ వాఘ్మేలతో కూడిన నిర్వాహక బృందం ఈ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈకార్యక్రమంలో ఏఐ-ఆధారిత రోగ నిర్ధారణ, కణజాల సేకరణ కోసం క్రయోబయాప్సీ, పల్మనరీ రీహాబిలిటేషన్, ఊపిరితిత్తుల మార్పిడి, ఐఎల్‌డి రోగులకు రిమోట్ పర్యవేక్షణ గురించి చర్చించారు. ఈ సింపోజియం యొక్క ప్రాముఖ్యత గురించి అపోలో హాస్పిటల్స్ తెలంగాణ ప్రాంత సీఈఓ వి తేజస్వీరావు మాట్లాడుతూ శ్వాసకోశ సంరక్షణలో అత్యాధునిక సాంకేతికతను వినియోగించడంలో అపోలో యొక్క నిబద్ధతను వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ "ఏఐ-ఆధారిత డయాగ్నస్టిక్స్ ఐఎల్‌డి నిర్ధారణను మారుస్తున్నాయి. ముందుగా సమస్యను గుర్తించడం, మరింత ఖచ్చితమైన రోగ నిర్ధారణలను సాధ్యం చేస్తున్నాము. అపోలో వద్ద రోగి ఫలితాలను మెరుగుపరచడానికి, భారతదేశం అంతటా ప్రత్యేకమైన ఐఎల్‌డి సంరక్షణను అందుబాటులోకి తీసుకురావడానికి మేము సాంకేతికతను ఉపయోగించుకోవడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఐఎల్‌డి యొక్కఖచ్చితమైన నిర్ధారణకు క్లినికల్ అసెస్‌మెంట్, సహాయక రేడియాలజికల్ పరిశోధనలు, కణజాల సేకరణకోసం క్రయోబయాప్సీ వంటి అధునాతన బ్రోంకోస్కోపిక్ పద్ధతుల ఏకీకరణ అవసరం. నిర్దిష్ట ఐఎల్‌డి లక్షణాలను గుర్తించడంలో తగిన చికిత్స ప్రణాళికలను రూపొందించడంలో ఈ సాధనాలు కీలకం" అని అన్నారు. అపోలో హాస్పిటల్స్ తెలంగాణ ప్రాంత మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్రబాబు మాట్లాడుతూ "భారతదేశంలో సంభవిసోన్న మొత్తం మరణాలలో 12% కంటే ఎక్కువ దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధుల వల్ల సంభవిస్తున్నాయి, తప్పుగా నిర్ధారణ చేయబడిన పరిస్థితులలో ఐఎల్‌డి ఒకటి ఆస్పైర్ 2025లో జరిగిన చర్చలు ప్రధానంగా పల్మనాలజిస్టులు, రేడియాలజిస్టులు, హిస్టోపాథాలజిస్టుల మధ్య సహకార ప్రయత్నంపై దృష్టి సారించాయి.

# రవీంద్ర భారతిలో నిర్వహించిన ఛలో భాగ్యనగర్ అరె కటిక మహాసభకు తరలివచ్చిన దివ్యాంగుడు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర అరె కటిక సంఘం తరపున మంగళవారం రవీంద్రభారతిలో నిర్వహించిన "ఛలో భాగ్యనగర్" మహాసభకు జంట నగరాలతోపాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుంచి భారీగా అరె కటిక కులస్థులు తరలివచ్చారు. ఈ మహసభకు దివ్యాంగులుసైతం తరలివచ్చి,తమవంతు మహాసభకు పూర్తి మద్ధతుగా నిలిచారు.

# పిక్సెలిన్ సైన్సెస్ వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించడానికి పాలిహలైట్ కాంప్లెక్స్, బెలెనస్, వెర్వాక్టర్‌లు పరిచయం




హైదరాబాద్, మేజర్ న్యూస్: వ్యవసాయ ఆవిష్కరణలలో అగ్రగామిగా ఉన్న పిక్సెలిన్ సైన్సెస్, పంటల దిగుబడిని పెంచడానికి, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, తెగుళ్ళ నిరోధకతను పెంపొందించడానికి రూపొందించిన సంచలనాత్మక పరిష్కారమైన పాలిహలైట్ కాంప్లెక్స్, బెలెనస్ మరియు వెర్వాక్టర్ లను హెచ్‌ఐసీసీ లో జరిగిన వ్యవసాయ సదస్సులో పాల్గొన్న తుమ్మల యుగంధర్ చే సగర్వంగా ప్రకటించారు. వాటితోపాటు డ్రోన్ మరియు ఏఐ సహాయం తో కూడా వ్యవసాయం చేసే పద్ధతులు వివరించారు.సంవత్సరాల పరిశోధన తర్వాత అభివృాఎద్ధి చేయబడిన, ఉత్పత్తులు సహజ పదార్థాలు, స్థిరమైన పోషకాల పంపిణీ, నీటి సంరక్షణ, వ్యాధి నిరోధకతను ఏకీకృాఎతం చేస్తాయి. ఎరువుల వాడకాన్ని తగ్గించడం, డ్రోన్ లు ఏఐ ఆప్ లో ద్వారా తకువ సమయం లో రైతులకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా పిచికారి చేయడం ద్వారా రైతులు ఇప్పుడు పంట దిగుబడిని 20 నుండి 50 శాతం పెంచుకోవచ్చు అని తుమ్మల యుగంధర్ ఈ సదస్సులో తెలిపారు.పిక్సెలిన్ సైన్సెస్ సుస్థిర వ్యవసాయానికి కట్టుబడి ఉంది. కంపెనీ మేనేజ్మెంట్ బసంత్ నాదెళ్ల, ప్రదీప్ యల్లంకి, మురళీ నాదెండ్ల, హరి నాదెండ్ల, రాంబాబు, సతీష్ నలజాల మాట్లాడుతూ, మా కంపెనీ ఉత్పత్తులు ఆధునిక వ్యవసాయ సవాళ్లను ఎదుర్కోవడానికి పర్యావరణ అనుకూలమైన మరియు తక్కువ ఖర్చుతో కూడిన పరిష్కారంతో రైతులకు శక్తిని ఇస్తాయని చెప్పారు.పిక్సెల్ సైన్స్ ఉత్పత్తుల యొక్క ముఖ్య లక్షణాలు:వెర్వాక్టర్: ఇది మొక్కల పెరుగుదల మరియు అభివృాఎద్ధిని మెరుగుపరచడానికి రూపొందించిన ఆధునిక గ్రాన్యులేటెడ్ ఖనిజ ఎరువులు. ఇది పొటాషియం, సల్ఫర్, కాల్షియం, మెగ్నీషియం మరియు సోడియం వంటి అవసరమైన పోషకాలను అందిస్తుంది.బెలెనస్ : కిరణజన్య సంయోగక్రియ మరియు కొవ్వులు, ప్రోటీన్లు మరియు కార్బోహైడ్రేట్ల సంశ్లేషణను సక్రియం చేస్తుంది.పాలీహలైట్ కాంప్లెక్స్: మొక్కలలో ఉష్ణ నిరోధకతకు మద్దతు ఇస్తుంది. విటమిన్లు (ప్రొవిటమిన్ ఏ, బీ1, మరియు సీ) చక్కెరలు చేరడం మెరుగుపరచండి.

# మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన చంద్రకాంత్

**-చంద్రకాంత్‌ను సన్మానించిన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు**

చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 11)ః వ్యవసాయ కుటుంబంలో జన్మించి మూడు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికై అందరితో శభాష్ అనిపించుకున్నాడు. శంకర్‌పల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఒగ్గు విఠలయ్య, వినోద దంపతుల రెండో కుమారుడు ఒగ్గు చంద్రకాంత్ గ్రూప్-4లో రాష్ట్రంలో 27ర్యాంక్, జూనియర్ లెక్చరర్ రాష్ట్రంలో 3వ ర్యాంక్, గ్రూప్-2లో రాష్ట్రంలో 27 ర్యాంక్‌లు సాధించి అందరి మన్ననలు పొందారు. నేటి పోటీ ప్రపంచంలో పట్టుదలతో చదివి తల్లిదండ్రులు కన్న కలాలను నిజం చేశాడు. ఈసందర్భంగా ప్రభుత్వ ఉద్యోగిగా ఎంపికైన చంద్రకాంత్ మాట్లాడుతూ.... తమది వ్యవసాయ కుటుంబం. తల్లిదండ్రులు వ్యసాయం చేసి తనను ఎంతో కష్టపడి చదివించారు. వారి కష్టం చూసి ఎలాగైన ప్రభుత్వం ఉద్యోగం సాధించాలని పట్టుదలతో చదివి ప్రభుత్వ ఉద్యోగం సాధించాను. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజలకు మంచి సేవలందించడమే నా లక్ష్యమని తెలిపారు.

## ఆధ్యాత్మిక పాటల ఆల్బమ్ ఓంకార స్వరూప్ శ్రీ లహరికృష్ణ అమృత్ గీతాయన్ విడుదల



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : సేవాలాల్ బంజారా భవన్ లో ఆధ్యాత్మిక ఆల్బమ్' ఓంకార స్వరూవు శ్రీ లహరి కృాఎష్ణ అమృావిత్ గీతాయన్' విడుదల చేయబడినది. బంజారాహిల్స్, రోడ్ నెంబర్ 10 లో గత శనివారం మనుజ్యోతి ఆశ్రమం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమమునకు శ్రీరామ్ తివారి రిటైర్డ్ ఐపీఎస్ ఆఫీసర్ అధ్యక్షత వహించారు.ముఖ్య అతిథులుగా డాక్టర్ శ్రీమతి అహిల్యా మిశ్రా, గజల్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమమునకు ఒకే దేవుడు ఒకే దేశము అను సిద్ధాంతమును అనుసరించిన అనేక వందల మంది జనులు హాజరయ్యారు. సభను ఉద్దేశించి మనుజ్యోతి ఆశ్రమ అధ్యక్షులు శ్రీ ఉపాజ్ నవరాజా మాట్లాడుతూ, ఈ యాంత్రిక జీవన ప్రయాణంలో ఈ పాటలు జనులందరికి చాలా ప్రయోజనకరముగా ఉంటాయని ఇంకా మానవాళికి వెలుగుగా మనుజ్యోతి ఆశ్రమం పనిచేస్తుందని, అందరూ సమైక్యతతో ఒకే భగవంతుని గ్రహించి దానియందు ఐక్యపడాలని సభను ఉద్దేశించి ఆయన చెప్పారు. గజల్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ... మనుజ్యోతి ఆశ్రమం గొప్ప ఆధ్యాత్మిక సేవ చేయుచున్నది అని అన్నారు. నేను కూడా మనుజ్యోతి ఆశ్రమమును తప్పక దర్శిస్తానని, మీరు కూడా అందరూ మన జ్యోతి ఆశ్రమమును దర్శించాలని సభను కోరారు. తమిళనాడు నుండి, ఆంధ్ర, బిలాయి, ఢిల్లీ, ఒరిస్సా నుండి అనేకమంది శ్రీమన్నారాయణ శ్రీ లహరికృాఎష్ణ భక్తులు మనుజ్యోతి ఆశ్రమ స్నేహితులు కలుసుకున్నారు .అంతే కాకుండా ఈ ఆల్బమ్ లోని గాయకులు పద్మశ్రీ అనూప్ జలోటా, శ్రీమతి సాధన సర్గం పంపిన అభినందన ప్రశంసలతో యింకా గాయకులు శ్రీకాంత్ కృాఎష్ణ, ప్రసన్న జోషి, రాజ్యలక్ష్మి సంజయ్ వారి గానములతో సభ రసావంతరంగా, కరతళ ధ్వనులతో ఓంకార స్వరూప్ శ్రీ లహరికృాఎష్ణ అమృావిత్ గీతాయన్ ఆధ్యాత్మిక పాటలు విడుదల చేయబడ్డాయి. సభ తరువాత ఆల్బమ్ పాటలకు నృావిత్య ప్రదర్శన కూడా జరిగినది. హైదరాబాద్ ఎడిషనల్ కలెక్టర్ పీ కదిరా వన్ కూడా కలుసుకున్నారు. ఈ ఆల్బమ్ శ్రీరామ్ తివారి గారి విడుదల చేయగా, ప్రతులను శ్రీమతి అహిల్యా మిశ్రా గారు, శ్రీ గజల్ శ్రీనివాస్ గారు, హైదరాబాద్ అడిషనల్ కలెక్టర్ పి కదిరావన్ గారు స్వీకరించారు. ఈ ఆడియో ఆల్బమ్ కు మనుజ్యోతి ఆశ్రమ నిర్వాహకులు శ్రీ ఉపాస నవరాజా , శ్రీ లియో కొలంబస్ నిర్మాతలుగా ఉన్నారు. దీని మ్యూజిక్ డైరెక్టర్ శైలస్ డాని , దీనికి అద్భుతముగా పాటలను రచించిన సురేష్ తివారి ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పేదల జీవితాలకు సీఎంఆర్ఎఫ్‌తో భరోసా : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు భరోసా ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటుందని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ. 1,20,000/- ఒక లక్ష ఇరవై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మంగళవారం ఆయన నివాసంలో అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృాఎషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతోమంది పేదలు ఆర్థిక సహాయం పొందుతున్నారని చెప్పారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా ఇస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు



శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ చౌదరి, కాశినాథ్ యాదవ్, తిరుపతి, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం17 వ వార్షిక బ్రహ్మోత్సవం

### శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ మహంకాళి అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం...

### పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని బీకే ఎనక్లేవ్ కాలనీలో గల శ్రీ పద్మావతి ఆండాళ్ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం17 వ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా స్వామి వారి కల్యాణ మహోత్సవం కార్యక్రమంలో పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మియాపూర్ లోని శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ మహంకాళి




అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ , ఎనక్లేవ్ కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ప్రతాప్ రెడ్డి,రాంభూపాల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, జనార్దన్ రెడ్డి టెంపుల్ కమిటీ సభ్యులు సాయికృాఎష్ణన్, తిరుపతి నాయుడు,స్వామి నాయుడు వెంకటేశ్వర్లు, సదానందము, మనోహర్ సింగ్ ,మాజీ కౌన్సిలర్ రాంచందర్ ముదిరాజు, నాయకులు మోహన్ ముదిరాజ్, గంగాధర్,మహేందర్, తిమ్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా రిసోర్స్ పర్సన్ రామ్ రెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చ్ 11): హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జిల్లా రిసోర్స్ పర్సన్ రామ్ రెడ్డి తెలిపారు తెలంగాణ ప్రభుత్వ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మిదకు కందుకూరు మండలంగుమ్మడి వెళ్లి గ్రామంలో లక్ష్మీనరసింహస్వామి జాతర సందర్భంగా వై ఆర్ జి కేర్ స్వచ్ఛంద సంస్థ, లింకు వర్కర్స్ స్కీం ప్రాజెక్టు రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు శిబిరంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రజలందరూ హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, హెచ్ఐవి, ఎయిడ్స్ అంటువ్యాధి కాదని తెలియజేశారు. తెలియని వారితో అక్రమ సంబంధాల వల్ల హెచ్ఐవి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. శిబిరంలో 75 మందికి రక్త పరీక్షలు బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించారు.ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి కౌన్సిలర్ అనిల్ కుమార్, మాజీ సర్పంచ్ గౌరవ ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్ రఘు,లింకు వర్కర్ రజిత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యావకాశాలు విజ్ఞానాన్ని పరస్పరం అందించుకునేందుకు ఒప్పందం



సోమాజిగూడ /మేజర్ న్యూస్ :విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులకు అక్కడి యూనివర్సిటీల్లోని విద్య, ఉపాధితో పాటు పలు రకాల సమాచారం కోసం ఏఐఆర్సీ(అసోసియేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఎన్రోల్మెంట్ మేనేజ్మెంట్) సంస్థతో సిఫియా(కన్సార్టియం ఆఫ్ ఫారెన్ ఎడ్యుకేషన్ అడ్వైజర్స్) ఒప్పందం దోహదం చేస్తుందని సిఫియా అధ్యక్షుడు శేఖర్ భూపతి అన్నారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని తాజ్దక్కన్ హోటల్లో ప్రపంచ వ్యాప్తంగా 450 సంస్థలతో అనుబంధం కలిగిన అమెరికాకు చెందిన ఏఐఆర్సీ సంస్థతో కన్సార్టియం ఆఫ్ ఫారెన్ ఎడ్యుకేషన్ అడ్వైజర్స్ సంస్థ ఒప్పందాన్ని కుదర్చుకుంది. ఈ ఒప్పందం వల్ల విద్యార్థులకు అమెరికా, యూకే, జర్మనీ, ఆస్ట్రేలియా దేశాల్లోని యూనివర్సిటీల్లో విద్యార్థుల ఏం కోరుకుంటున్నారో, ఎటువంటి కోర్సులు అవసరం అవుతున్నాయో అక్కడి యూనివర్సిటీ ప్రతినిధులు, ప్రభుత్వాలతో చర్చించేందుకు అవకాశం ఉంటుందని వారు తెలిపారు. చాలా మంది సోషల్ మీడియాలో కొన్ని కనీస సమాచారం లేని న్యూస్ ఛానెల్స్ చూసి విద్యార్థులు వారి తల్లిదండ్రులు అపోహ చెందుతున్నారని వారందరి ప్రశ్నలకు సమాధానంగా ఈ వేదిక పని చేస్తుందని ఏఐఆర్సీ ఈడీ డాక్టర్ క్లే హార్మన్ తెలిపారు. అమెరికాలో ఇప్పుడు యూనివర్సిటీల్లో విద్యార్థులకు ఉన్న రూల్స్ కొత్తవేవి కాదని అవి గతంలో కూడా ఉన్నవేనని కానీ కొంత మంది అవేవే ట్రంప్ వచ్చిన తర్వాత పెట్టినట్లు ప్రచారం చేస్తున్నారని అది కరెక్టు కాదని వారు అన్నారు. గతంలో పోలిస్తే ఇప్పుడు విదేశాల్లో చదువుకునే విద్యార్థులు సంఖ్య అంతకంతకు పెరుగుతున్నదని అందులోనూ హైదరాబాద్ విద్యార్థుల సంఖ్య ఇంకా పెరుగుతున్నదని అన్నారు. వీసా పొందడంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వారికి సరైన అవగాహన కల్పించి వీసా పొందేలా చేయడంలో ఆయా ఏజెన్సీలు కృాఎషి చేయాలని వారికి పూర్తి అవగాహన ఉంటే వీసా పొందడం పెద్ద కష్టమేమి కాదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఆర్సీ అధ్యక్షుడు డాక్టర్ రాబర్ట్ సమ్మర్స్ సిఫియా ఉపాధ్యక్షుడు సూర్య గణేష్ వాల్మీకి, సెక్రటరీ నవీన్ యాతవు, జాయింట్ సెక్రటరీ, గ్లోబల్ ట్రీ వ్యవస్థాపకులు శుభకర్ ఆలపాటి తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత



మల్లికేడి రాములు ;మధుకర్ రూపేష్ రాజు ; శంకర్ ; శివ శంకర్ ; కృాఎష్ణా జీ..లు రవీంద్ర భారతిలో జరిగిన ఆరె కటిక మహాసభకు హాజరయ్యారు.ఆరె కటిక సామాజిక వర్గాల ఐక్యతకు ఈ సభ ప్రతీకగా విజయవంతం అయ్యిందని ఈ నేతలు పేర్కొన్నారు.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**

# ప్రణయ్ హత్య, కోర్ట్ తీర్పు పరువు కోసం అర్రులు చాస్తున్న శక్తులకు హెచ్చరిక

## దళితు బహుజన పార్టీ, జాతీయ అధ్యక్షులు, సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్




సైఫా బాద్ / మేజర్ న్యూస్ : ప్రణయ్ హత్య కేసులో జిల్లా, ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పు పరువు హత్యలు చేస్తున్న కుల దుచార హంతక ముఠాలకు గుణపాఠం కావాలని, దళిత బహుజన పార్టీ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలువునిచ్చారు మంగళవారం పార్టీ కేంద్ర కార్యాలయం లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కిరాతక హత్య కేసుని విస్తృతంగా స్థాయిలో విచారణ చేసి హంతకులకు శిక్షలు పడే విధంగా విధులు నిర్వహించిన పోలీస్ అధికారులను ఈసందర్భంగా అభినందించారు. కేసులో ప్రధాన నిందితుడు. బిహారీ సుపా రీ గ్యాంగ్ స్టార్, కిరాయి అంతకుడు సుభాష్ శర్మకు ఉరిశిక్ష, మిగతా నిందితులందరికీ జీవిత ఖైదీ శిక్ష లు జిల్లా కోర్టు విధించడం దోషులందరికీ సరైన శిక్షలు పడిందన్నారు. ఈ తీర్పుని మొత్తం దళిత సమాజం స్వాగతిస్తుందన్నారు. ఇప్పటికైనా కులాంతర వివాహాలు చేసుకున్న దంపతుల పట్ల, వారి తల్లిదండ్రులు బంధువులు, కుల వివక్షతో చూడకుండా సామాజిక. కుటుంబ మానవతా బాధ్యతతో వ్యవహరించాలని చెప్పడానికి ఈ తీర్పు కనువిప్పన్నారు. మనుషులు తయారు చేసుకున్న కుల వ్యవస్థను ఆచరించడం ద్వారా మొత్తం సమాజానికి హాని జరిగే ప్రమాదం ఉందని చెప్పే గట్టి ఉదాహరణ ప్రణయ్ హత్య కేసులో కోర్టు తీర్పు అన్నారు. కోర్టు తీర్పు తర్వాత బాధితులకు బెదిరింపులు వస్తున్నందున, ప్రణయ్ తల్లిదండ్రులకు, ఆయన సోదరుడికి ప్రణయ్ భార్య అమృతకు ఆమె కుమారుడికి తక్షణమే ప్రభుత్వం రక్షణ కల్పించాలని, రాష్ట్ర డిజిపి ముఖ్యమంత్రి స్పందించాలని కృష్ణ స్వరూప్ కోరారు. ఈ తీర్పు ని కచ్చితంగా అమలుపరచాల్సిన బాధ్యత ప్రభుత్వం, జ్యూడిషల్ అధికారుల మీదే ఉందన్నారు. జిల్లా కోర్టు విధించిన శిక్షలు నుంచి తప్పించు కోవడానికి హైకోర్టు, సుప్రీంకోర్టులలో దోషులు అప్పీల్లో, రాష్ట్ర ప్రభుత్వం. ప్రభుత్వ స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ గట్టిగా కౌంటర్ చేయాలని, నిందితులకు బెయిల్ రాకుండా, జిల్లా కోర్టు తీర్పు పై, స్టేలు రాకుండా రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ గట్టి వాదధలను వినిపించాలని కృష్ణ స్వరూప్ డిమాండ్ చేశారు. దోషుల్లో కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారని ఈ విషయంలో, రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తే, మొత్తం దళిత సమాజం ప్రభుత్వ మీద తిరుగుబాటు చేస్తారని కృష్ణ స్వరూప్ హెచ్చరించారు. నల్గొండ జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు ఇచ్చిన తీర్పుతో ఇప్పుడిప్పుడే కోర్టుల మీద దళిత సమాజానికి ఒక నమ్మకం వస్తుందన్నారు. తెలంగాణలో 2014 నుండి 25 వరకు మొత్తం 10 ఏళ్లలో దళితుల మీద జరిగిన దాడులు హత్యలు హత్యకాండలపై విస్తృతంగా విచారణ చేసి నిందితులందరికీ సరైన శిక్షలు పడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ చట్టమును రాష్ట్రంలో పటిష్టంగా అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ గోలి నరేష్. పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మద్దెల ప్రవీణ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బారావు పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ పార్టీ గ్రేటర్ మహిళా శాఖ అధ్యక్షురాలు బండారి లావణ్య. మాల మహానాడు మహిళా జాతీయ అధ్యక్షురాలు సిహెచ్ రోజా లీల. రాష్ట్ర అధ్యక్షురాలు ఏం పద్మ గ్రేటర్ అధ్యక్షురాలు జి హేమలత తదితరులు పాల్గొన్నారు

# యూత్4జాబ్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్న అమెజాన్ ఇండియా

## దివ్యాంగులైన మహిళలకు ఇ-కామర్స్ మార్కెట్‌లో అవకాశాలు కల్పించే లక్ష్యం



హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో పేదరికం లేని జీవితం కోసం దివ్యాంగులైన యువతకు సహాయం చేయడంపై దృష్టి సారించిన యూత్4జాబ్స్ ఫౌండేషన్తో అమెజాన్ ఇండియా భాగస్వామ్యం కుదుర్చుకుంది. దివ్యాంగులైన మహిళా విక్రేతలకు మద్దతు ఇవ్వడం దీని లక్ష్యం. అమెజాన్.ఇన్ ని ఉపయోగించి వారి వ్యాపారాన్ని ఆన్లైన్లో పెంచుకోవడానికి ఇది తోడ్పడుతుంది. దాని అమెజాన్ సహేలి కార్యక్రమం ద్వారా, ఇది ప్రతిభావంతులైన, దివ్యాంగులైన మహిళలకు విస్తృత మార్కెట్ అవకాశాల మధ్య వున్న అంతరాన్ని తగ్గిస్తుంది, తద్వారా వారు డిజిటల్ ఆర్థిక వ్యవస్థలో తమ వ్యాపారాన్ని పెంచుకోవచ్చు. భారతదేశంలోని మహిళా వ్యవస్థాపకులు మరియు స్థానిక మహిళల యాజమాన్యంలోని వ్యాపారాల నుండి స్థానికంగా తయారు చేయబడిన ఉత్పత్తులపై అవగాహన మరియు అవకాశాలను పెంచే లక్ష్యంతో అమెజాన్ సహేలి కార్యక్రమం 2017లో ప్రారంభించబడింది. ఈ భాగస్వామ్యంతో, అమెజాన్ ఈ మహిళా విక్రేతలకు వరా ప్లను నిర్వహిస్తుంది, ఆన్బోర్డింగ్ మరియు ఖాతా నిర్వహణ మద్దతును అందిస్తుంది. డిజిటల్ మార్కెటింగ్, పనితీరు మార్కెటింగ్, ఉత్పత్తి జాబితా మెరుగుదల మరియు ప్రకటన పరిష్కారాలపై వారికి ఆచరణాత్మక శిక్షణ ఇవ్వబడుతుంది, ఇది వారికి బలమైన ఆన్లైన్ వ్యాపారాన్ని సృష్టించడంలో సహాయపడుతుంది. కస్టమర్ ప్రవర్తన మరియు అంచనాలను, అలాగే కీలకమైన మార్కెట్ ధోరణులను అర్థం చేసుకోవడానికి సహాయపడే విలువైన డేటా ఆధారిత పరిజ్ఞానం మరియు కొలమానాలను కూడా వారు పొందుతారు. ఈ భాగస్వామ్యం గురించి అమెజాన్ ఇండియా సేల్స్ డైరెక్టర్ గౌరవ్ భట్నాగర్ మాట్లాడుతూ, భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో మహిళా వ్యవస్థాపకుల సామర్థ్యాన్ని మేము గుర్తించాము. యూత్4జాబ్స్తో మా భాగస్వామ్యం, మా ఇ-కామర్స్ ప్లాట్ఫామ్లో విజయవంతమైన వ్యాపారాలను నిర్మించడానికి సాధనాలు, అవకాశాలను అందించడం ద్వారా వైకల్యాలున్న మహిళలకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమం మరింత సమగ్రమైన డిజిటల్ మార్కెట్ప్లేస్ను సృష్టించడంలో దోహదపడుతుందని మేము విశ్వసిస్తున్నాము అని అన్నారు. ఈ సందర్భంగా యూత్4జాబ్స్ వ్యవస్థాపకురాలు మీరా షెనాయ్ మాట్లాడుతూ, అమెజాన్ సహేలితో మా భాగస్వామ్యం యువతకు, ముఖ్యంగా దివ్యాంగులైన మహిళలకు స్థిరమైన జీవనోపాధిని నిర్మించాలనే మా నిబద్ధతకు అనుగుణంగా ఉంది. వారికి ఆన్లైన్ మార్కెట్ప్లేస్లు మరియు నైపుణ్యాలను పెంచుకునే అవకాశాలను అందించడం ద్వారా, వారిని స్వీయ సమృద్ధి సాధించేలా తోడ్పడటం మాత్రమే కాకుండా, డిజిటల్ ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన సహకారిగా కూడా మార్చాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. స్వయం సహాయక బృందాలు మరియు వికలాంగ మహిళల ఆర్థిక సాధికారత కోసం, అట్టడుగు స్థాయిలో పనిచేయడానికి, కర్ణాటక వంటి ప్రభుత్వాలతో మాకు భాగస్వామ్యాలు ఉన్నాయి. ఈ సహేలీ భాగస్వామ్యంతో, వైఖరి అడ్డంకులను పరిష్కరించాలని, ఈ దుర్బల మహిళల వ్యవస్థాపక సామర్థ్యాన్ని వెలికి తీయాలని, తద్వారా స్వరం లేని వారికి వారి కుటుంబాలు మరియు సమాజంలో స్వరం ఇవ్వాలని మేము ఆశిస్తున్నాము... అని అన్నారు. అమెజాన్ సహేలీలో భాగంగా, డిజిటలైజేషన్ను ప్రోత్సహించడానికి మరియు మహిళా వ్యవస్థాపకులకు అవసరమైన సాధనాలను అందించడానికి భాగస్వాములతో కలిసి అమెజాన్ పనిచేస్తుంది, ఇది వారి డిజిటల్ ప్రయత్నాలలో విజయం సాధించడానికి వీలు కల్పిస్తుంది. నేడు, ఇది పట్టణ మరియు గ్రామీణ రంగాల నుండి 16 లక్షలకు పైగా మహిళా వ్యవస్థాపకులకు చేరువైన 60+ భాగస్వాములను కలిగి ఉంది, దుస్తులు, ఆభరణాలు, కిరాణా సామాగ్రి వంటి పది విభాగాలలో వేలాది ఉత్పత్తులను కలిగి ఉంది. 80,000+ కంటే ఎక్కువ మంది మహిళా కళాకారులు ఈ భాగస్వామ్యంలో ఉండటం తో పాటుగా దాని నుండి ప్రయోజనం పొందుతున్నారు. ఈ కళాకారులు తమ జీవనోపాధికి మద్దతు ఇవ్వడానికి ఈ ఉత్పత్తులను ఉత్పత్తి చేసి విక్రయిస్తారు. అమెజాన్ తమ పర్యావరణ వ్యవస్థ అంతటా మహిళలకు అనేక అవకాశాలను అందించింది, వీరిలో సెల్లర్లు, ఆపరేషన్స్ నెట్వర్క్ భాగస్వాములు, కమ్యూనిటీ లబ్ధిదారులు, ఉద్యోగులు మరియు అసోసియేట్లు ఉన్నారు, వీరందరూ దేశవ్యాప్తంగా అమెజాన్ యొక్క విభిన్న కస్టమర్ బేస్ను సానుకూలంగా ప్రభావితం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇది తమ సంస్థ లోపల మరియు వెలుపల మహిళలను శక్తివంతం చేయడానికి వివిధ ప్రయోజనాలు, కార్యక్రమాలు ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమాలు మహిళా సాధికారత పట్ల అమెజాన్ యొక్క అంకితభావాన్ని మరియు ఇ-కామర్స్ పర్యావరణ వ్యవస్థలో వైవిధ్యం, సమానత్వం మరియు చేరికను పెంపొందించడంలో దాని అచంచలమైన నిబద్ధతను హైలైట్ చేస్తాయి.

## సీఎంఆర్ఎఫ్ పథకం పేద కుటుంబాలకు ఎంతో భరోసానిస్తుంది
### – కార్పొరేటర్ సీఎన్.రెడ్డి



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకంలో భాగంగా పేద కుటుంబాల సభ్యులుకు మెరుగైన చికిత్స నిమిత్తం ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయం ఎన్నో కుటంబాలకు భరోసానిస్తుందని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ సీఎన్.రెడ్డి పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ పథకంలో భాగంగా డివిజన్‌కు చెందిన నాలుగురికి ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కులను మంగళవారం తన కార్యాయలంలో సీఎన్.రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరకాస్తు చేసుకున్న వారికి సకాలంలో సహాయం అందజేయాలన్న సంకల్పముతో నేడు డివిజన్‌లో నివాసం ఉంటున్న శ్రీమన్నారాయణ, హబీబునిస్సా, నసీర్ ఖన్ ఈ ముగ్గరికి 60 వెయిల రూపాయలు అలాగే ఫిర్దోస్ తర్రానూమ్‌కు 47500 రూపాయల విలువ గల చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, పలువురు కాంగ్రేస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## పోలీసు సిబ్బందిని అభినందించిన డాక్టర్ కోట నీలిమ




అమీర్ పేట,మేజర్ న్యూస్: ఇటీవల ఎస్సార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గురుమూర్తినగర్ శ్రీ వినాయక స్వామి దేవాలయంలో పంచలోహ విగ్రహాలు చోరీ అయ్యాయి. ఎస్సార్ నగర్ పోలీసులు 48 గంటల్లో కేసును ఛేదించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. విషయం తెలుసుకున్న సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ పోలీసులను అభినందించారు. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా దేవాలయ కమిటీలతో కలిసి పని చేయాలని కోరారు.

## ఎస్.ఎన్.డి.పి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
### : అధికారులను ఆదేశించిన కమిషనర్ ఇలంబర్తి



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): దుర్గం చెరువు వద్ద చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రెయిన్, ఎస్.ఎన్.డి.పి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జీహెచ్ఎంసీ ఉన్నతాధికారులతో కలిసి దుర్గం చెరువు పరిసరాలను కమిషనర్ ఇలంబర్తి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ చెరువు నిర్వహణ, వరద నీరు, మురుగు నీరు సమస్యలను సమీక్షించారు. స్థానిక నివాసితులు, వాకర్ల నుండి అభిప్రాయాలను సేకరించారు. వరద నీరు, మురుగు నీటి ప్రస్తుత పరిస్థితి ని ఎస్.డబ్ల్యూ.డి కన్సల్టెంట్, హెచ్.ఎం.డబ్ల్యు,ఎస్.ఎస్.బి ద్వారా సమగ్రంగా పరిశీలించిన తర్వాత మురుగునీటి లైన్ల నిర్మాణాన్ని చేపట్టాలని లేక్స్ అడిషనల్ కమిషనర్ కు సూచించారు. హైటెన్షన్ కేబుల్ లైన్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకున్న తర్వాత ఎస్.ఎన్.డి.పి పనులను కొనసాగించాలని సి.ఇ ని ఆదేశించారు. ట్రాఫిక్, అనుబంధ విభాగాలతో సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలని శేరిలింగంపల్లి జోన్ కమిషనర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లేక్స్ అడిషనల్ కమిషనర్ శివకుమార్ నాయుడు, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, ఎస్.ఎన్.డి.పి చీఫ్ ఇంజనీర్, ఎస్.ఇ మెయింటెనెన్స్ భాస్కర్ రెడ్డి, లేక్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డు డిప్యూటీ జనరల్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.